WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, డిసెంబర్ 7, 2024 | సంపుటి - 21 | సంచిక 79 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

51 గ్రామాల విలీనానికి

# లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

2



హైదరాబాద్, డిసెంబర్ 6(నినాదం):

ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్.పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే.

వాహనాల క్రమబద్ధీకరణకు

# స్క్రాప్ పాలసీ

వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి

## 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ

- డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం
- డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు
- ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్

2







# వైభోగం బిజిగిరి ఇంటి కళ్యాణం

## ఘనంగా నినాదం ఎడిటర్ కుమార్తె వివాహం ▪ హాజరైన ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు

కరీంనగర్, డిసెంబర్6(నినాదం): నినాదం దినపత్రిక ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్ కుమార్తె సిరిచందన వివాహం అంగరంగవైభవంగా జరిగింది.శుక్రవారం కరీంనగర్ లోని శుభం గార్డెన్స్ లో జరిగిన ఈ వేడుకకు చొప్పదండి ఎమ్మెల్యే సత్యం,కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి,మాజీ ఎంఎల్సీ నారదాస్ లక్ష్మన్ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, సూడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎం ఎల్ ఎలు కోరుకంటి చందర్, రవిశంకర్,నాయకులు చల్ల హరిశంకర్,ఎసిపి ఎం వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టులు నగునూరి శేఖర్, రమణ,మోహన్ పూసాల తదితరులతో పాటు నగర పుర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు సాగిన ఈ వేడుక వైకుంఠవైభోగాన్ని తలపించింది.




కలిసొచ్చిన కాలానికి నడిసొచ్చిన

## నాయకుడే సిఎం రేవంత్ రెడ్డి

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాణ్యమైనవిద్య వైద్యం తో సమూల మార్పులు
- మంత్రి దామోదర రాజనర్సింహ
- వెనబడిన కొడంగల్ ప్రాంత అభివృద్ధి కి మంత్రులందరం సహకరిస్తాం
- మంత్రి శ్రీధర్ బాబు
- హరేకృష్ణ ఫౌండేషన్ సహకారాన్ని కొనియాడిన మంత్రులు

12

## సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?



తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది.

4లో..



## జనసేనలో 'బియ్యం' చిచ్చు!

ప్రస్తుతం ఏపీ రాజకీయాలు

### కాకినాడ పోర్టు కేంద్రంగా

సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరు పార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది.

మావోలకు పూర్వ వైభవం

# సాధ్యమయ్యేనా..?

- తెలంగాణలో మావోయిస్టుల ఎత్తులు
- ఆదిలోనే అడ్డుకుంటున్న పోలీసులు
- దండకారణ్యం దాటలేక పోతున్న నక్సల్స్
- పట్టు కోసం చేస్తున్న ప్రయత్నాలు విఫలం
- భారీ మూల్యం చెల్లించిన పార్టీ
- పార్టీకి సవాల్‌గా మారిన పోలీసుల ఎత్తుగడలు

ఒకప్పుడు మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా ఉన్న తెలంగాణాలో పూర్వ వైభవం కోసం చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతూనే ఉన్నాయి. పదేళ్ల క్రితం వరకు తెలంగాణాలోనే దండకారణ్యంపై పట్టున్న మావోయిస్టులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత చత్తీస్ గడ్‌కు మకాం మార్చి అక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో చత్తీస్ గడ్ రాష్ట్రంలో పోలీసుల నిర్బంధం పెరిగిపోయి తరచూ పార్టీకి నష్టాలు జరుగుతున్న క్రమంలో మళ్లీ తెలంగాణానే సేఫ్ జోన్‌గా భావిస్తున్నట్లు తెలుస్తోంది.



4

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

ఇందుకోసం దండకారణ్యం దాటి తెలంగాణాలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే గత కొద్ది మాసాలుగా జరుగుతున్న ఈ ప్రయత్నాలు విఫలం అవుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలను పసిగడుతున్న పోలీసులు వారి ఎత్తుగడలను చిత్తు చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కోవర్టులు, ఇన్‌ఫార్మర్‌ల సహకారంతో మావోయిస్టులపై పట్టు సాధిస్తున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు బావిస్తున్నట్లుగా తెలంగాణాలో మళ్లీ పూర్వ వైభవం సాధ్యమవుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు

# ఏడో గ్యారంటీగా స్వేచ్ఛ



## పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన

- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్, డిసెంబర్ 6(నినాదం):

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.



# బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు ఉన్న తేడా ఇదే.?

- కాంగ్రెస్ వ్యవహార శైలిని తప్పుపట్టిన కేసీఆర్
- వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు
- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం

హైదరాబాద్, డిసెంబర్ 6 (నినాదం):

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కేసీఆర్ కొనియాడారు.

▸▸తరువాయి2లో

విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే,

# ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




2

# వరుస భూప్రకంపనలు..

## ఆందోళనలో ప్రజలు

- 2021 జనవరిలోనూ సూర్యాపేట జిల్లాలో కంపించిన భూమి
- చింతలపాలెం మండలంలో అనేక ఇండ్లకు పగుళ్లు
- అయినా ప్రభుత్వం నుండి అందని సాయం
- బుధవారం సైతం ప్రకంపనలు
- భూమి కపించినట్లు అనిపిస్తే ఇండ్లలో నుండి బయటకు రావాలంటూ అధికారుల సూచన

3లో




కోదాడ, (నినాదం):

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భూప్రకంపనలతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. గతంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో... బుధవారం గోదావరి పరివాహకంలో అలజడి నెలకొంది. ఏమి జరుగుతుందోనని కొన్ని సెకండ్లపాటు ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ములుగు జిల్లా పరిధిలోని మేడారం ప్రాంతంలో వచ్చిన భూ ప్రకంపనలు ఒక్కసారిగా ప్రజలను ఉలికిపాటుకు గురిచేసింది. మేడలు, మిద్దెలు, అపార్టుమెంట్‌లలోని ప్రజలు ఆందోళన చెందారు.

## బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు ఉన్న తేడా ఇదే.?

దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడిరప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,**

ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ తప్పుబట్టింది. అంబేద్కర్ విగ్రహానికి కనీసం నివాళులర్పించకుండా నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. రాహుల్ గాంధీ జీ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించాలని మీరేమైనా మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏంటో ఈ చిత్రం చూస్తే తెలిసిపోతుందన్నారు. కేసీఆర్ హయాంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంబేద్కర్‌కు కనీసం నివాళులర్పించకుండా అవమానించారని మండిపడ్డారు. మీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎలా నిర్లక్ష్యం చేస్తుందో అనడానికి ఈ ఘటన నిదర్శనం అని పేర్కొన్నారు. ఎంత అవమానం రాహుల్ గాంధీ జీ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

**8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం**

**ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్**

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడిరచారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు

**నేడు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు**


హైదరాబాద్ : వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

**తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట**

**పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం**

హైదరాబాద్ :



గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు

# ఏడో గ్యారంటీగా స్వేచ్ఛ



**మొదటిపేజీ తరువాయి**

మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిరదని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తనవంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

### విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే,

# ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

**హైదరాబాద్ :**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ''అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?'' అని కేటీఆర్ ప్రశ్నించారు. ''ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది'' అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ా% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది'' అని కేటీఆర్ తెలిపారు. ''ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు.



ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హోదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి'' అని కేటీఆర్ అన్నారు. ''రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియా గాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా కాంగ్రెస్ తల్లి విగ్రహమా చెప్పాలి'' అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ప్రభుత్వాలు మారినప్పుడు**

విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు.ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘ మాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

**చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

**కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం**

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్ :

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు.

# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

**హైదరాబాద్, నినాదం:**

ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్షి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..!



కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..



సంపాదకీయం

### నాడు వారు.. నేడు వీరు..

## ప్రశ్నిస్తే ఎదురుదాడులు

రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ`2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్ధించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వల్లె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

## రాజ్యసభలో నోట్ల కలకలం

### 222 సీటు వద్ద రూ. 500 కట్టలు

**న్యూఢిల్లీ :**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడిరది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడిరచారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడిరచారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడిరచారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అం శంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

## సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?

తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసి కొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోనస్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బి య్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బి య్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లై సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన మరో 20 లక్షల టన్నుల ధాన్యం తక్కువ పడుతున్నది. ఇంత భారీస్థాయిలో సన్న బియ్యాన్ని బయట కొనుగోలు చేసి పంపిణీ చేస్తే సివిల్ సైప్లైపై భారీ ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.



## జనసేనలో 'బియ్యం' చిచ్చు!



ప్రస్తుతం ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ 'పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్ధ, రాజకీయ ప్రయోజనాల మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూలుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యాణ్ నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. పీడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదండలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుంటున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చన్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.

### ఢిల్లీలో గాలిలో నాణ్యత

## కొద్దిగా బెటర్

### నిబంధనలతో మారుతున్న వాతావరణం

**న్యూఢిల్లీ:**

దేశ రాజధాని ఢల్లీలో గాలి నాణ్యత మెరుగుపడిరది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడిరది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్-2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ -3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీపూర్‌లో 208, ఆర్కేపురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముండ్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం మెరుగుపడటంతో ఆంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్ఏపీ-4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది. సుప్రీం అనుమతితో రాజధానిలో శుక్రవారం నుంచి పాఠశాలలు తెరచుకున్నాయి. ఢల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో పాఠశాలలను పునఃప్రారంభిస్తున్నట్లు ఢల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

## 'మావో' లకు పూర్వ వైభవం సాధ్యమయ్యేనా..?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

**దశాబ్దకాలం క్రితం వరకు తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ప్రభుత్వానికి సవాల్‌గా ఉండేదనే చెప్పచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని అనేక అటవీ ప్రాంతాలను ఆనుకుని ఉన్న జిల్లాల్లో పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తూ ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా మార్చుకున్నారు. ఈ ప్రాంతంలో కనుమరుగవుతున్న అడువులు శత్రు దుర్భేధ్యంగా మారిపోవడంతో సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహించేందుకు మావోయిస్టులు సమాయత్తం కాగా అనేక లోపాల కారణంగా ఉనికిని కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే పక్కనే ఉన్న చత్తీస్‌గడ్ జిల్లాలోని బస్తర్ అటవీ ప్రాంతాన్ని ఎంచుకుని తమ కార్యకలాపాలను విస్తరింప జేసింది. ఈ క్రమంలో దండకారణ్యంలో తిరుగులేని పట్టు సాధించిన మావోయిస్టు పార్టీ మళ్లీ అక్కడ నిర్బందం పెరిగిపోవడంతో మళ్లీ తెలంగాణాను షెల్టర్ జోన్‌గా మార్చుకునే ప్రయత్నాలు చేస్తోంది.**



### దండకారణ్యం దాటలేక...

చత్తీస్‌గడ్ దండకారణ్యంలో పట్టుసాధించి పార్టీని విస్తరింపజేసి కార్యకలాపాలు సాగిస్తున్న క్రమంలో అక్కడి పరిస్థితులు మావోయిస్టులకు నష్టం కల్గిస్తున్నాయి. తరచూ పోలీస్‌ల కూంబింగ్‌లు, ఎదురు కాల్పులు, ఎన్‌కౌంటర్‌లతో విసిగివేసారి పోయిన మావోయిస్టులు దండకారణ్యం వీడేందుకు నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే తెలంగాణ పోలీసులు సైతం మావోయిస్టుల కదలికలను పసిగట్టి సరిహద్దుల్లోనే మకాం వేస్తుండటంతో దండకారణ్యం దాటలేని పరిస్థితులు మావోయిస్టులకు ఏర్పడినట్లు సమాచారం. ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని స్థితిగతులను తెలుసుకున్న మావోయిస్టు పార్టీ ఇక్కడే పూర్వవైభవం సాధించాలనే ఆలోచనతో సరిహద్దులు దాటేందుకు చేస్తున్న ప్రయత్నాలను పోలీసులు తిప్పికొడుతున్నారు.

### వైఫల్యాలను గ్రహించి ముందుకు...

కొత్త ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ తమ ఉనికిని చాటుకుంటూ ముందుకు సాగుతున్న క్రమంలో గతంలో తిరుగులేని పట్టు ఉన్న ప్రాంతాలను దూరం చేసుకోవడం పార్టీ వైఫల్యం చెందినట్లు గ్రహించారు. దీంతో కేంద్ర కమిటీ స్థాయిలో జరిగిన చర్చల్లో తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రయత్నించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు తెలంగాణ ప్రాంతంలో కొంతకాలంగా భూస్వాముల భూములపై పోరు బాటకు శ్రీకారం చుట్టారు. గతంలో పార్టీ ఎర్ర జెండాలు పాతి పంచిన భూములను దళారులు జోక్యం చేసుకుని వాటిని విక్రయిస్తున్నారన్న విషయం తెలుసుకుని హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన ఒకరిని హత్య కూడా చేసిన మావోయిస్టులు అంతకు ముందు మహాముత్తారం మండలంలో కూడా పలువురిని పోలీసు ఇన్ ఫార్మర్ల పేరిట హతమర్చారు. దండకారణ్యంలో పార్టీ ఉనికి లేనప్పుడు దండకారణ్య అటవీ ప్రాంతం తెలంగాణ కమిటీలకు షెల్టర్ జోన్ గా మార్చుకుని సరిహద్దు ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాలు కొనసాగించాలని ప్రయత్నించడం మొదలు పెట్టారు. మూడేళ్ల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పల్మెల అటవీ ప్రాంతంలో సాయుధ దళాన్ని రంగంలోకి దింపగా కూంబింగ్ పార్టీల ఈ విషయాన్ని గమనించడంతో ఎదురు కాల్పుల ఘటన చోటు చేసుకుంది. దీంతో పార్టీ శ్రేణులకు సంబంధించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇలా వైఫల్యాలను గ్రహించిన పార్టీ తెలంగాణాలో పట్టు సాధించే ప్రయత్నాల్లో లోపాలు లేకుండా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

### ఆదిలోనే బారీ మూల్యం...

గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ కొనసాగుతున్నప్పటికీ సాయుధ దళాలు సంచరించే పరిస్థితి మాత్రం తెలంగాణలో కనిపించడం లేదు. ఈ క్రమంలో తెలంగాణలో పూర్వ వైభవం సాధించాలనే మావోయిస్టుల ప్రయత్నాలకు ఆదిలోనే బారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పలుమార్లు ఎన్ కౌంటర్లు జరగడంతో పార్టీ క్యాడర్ సాయుధులుగా తిరగలేని పరిస్థితులే తయారయ్యాయి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీని తెలంగాణాలో బలోపేతం చేయాలన్న ఆలోచనతో బడే దామోదర్ అలియాస్ చొక్కారావుకు బాధ్యతలు అప్పగించారు. మరో వైపున కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ కు కూడా తెలంగాణాలోని పలు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. అయితే ఆసిఫాబాద్ మీదుగా ప్రవహిస్తున్న ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో మంగి ఏరియా దళాన్ని రంగంలోకి దింపారు. దళ కదలికలను పసిగట్టిన పోలీసులు 2016లో సరిహద్దుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు ఆత్రం శోభన్ అలియాస్ ఛార్లెస్, మంగి ఏరియా కమిటీ సభ్యుడు దినేష్ మరణించాడు. ఈసారి సరిహద్దులు దాటి తెలంగాణాలో పట్టు సాధించాలనే ఆలోచనతో ఏటూరునాగారం, మహదేవపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఎగులోపు మల్లయ్య అలియాస్ మధు, ఉరఫ్ కోటికి ఇటీవలే బాధ్యతలు అప్పగించారు. మూడు నెలల క్రితమే భాధ్యతలు తీసుకున్న ఆయన తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారం సమీపంలోని చల్పాక అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్‌లో మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందడం పార్టీ బారీ మూల్యం చెల్లించుకున్నట్లే అయింది.

# విజయవాడలో సంగీత నీరాజనం

- కళాకారులను ఒక్కసారి మననం చేసుకుద్దాం : మంత్రి దుర్గేష్



**విజయవాడ, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, కేంద్రమంత్రి, నటుడు సురేష్ గోపి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సామజవరగమన సంగీతాన్ని కేంద్రమంత్రి సురేష్ గోపి పాడి వినిపించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న సంగీత రంగంలోని కళాకారులను ఒకసారి మననం చేసుకోవడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. సంగీత నీరాజనం అంటే సంగీతానికి పునరంకితం అవ్వడమన్నారు. సంగీత నీరాజనం కార్యక్రమాన్ని తుమ్మలపల్లి కళాక్షేత్రంలోనే కాకుండా అమ్మవారి ఆలయం, దుర్గాఘాట్‌లోనూ నిర్వహిస్తున్నామన్నారు. పద్య నాటకం మనకు మాత్రమే సొంతమైన కల అని పేర్కొన్నారు. రాజమండ్రిలో దేవీ నవరాత్రుల సమయంలో పద్య నాటకాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. తోలుబొమ్మలాట, జానపద కళారూపాలు ఎన్నో రాష్ట్రంలో ఉన్నయని.. వాటన్నిటినీ బతికించుకోవాలని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే కళాకారులకు గుర్తింపు సాధ్యమన్నారు. సురేష్ గోపి అద్భుతమైన నటుడని.. అంతేకాకుండా ఆయన కేంద్ర మంత్రి కావడం మన అదృష్టమన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు రాష్ట్రంలో ఉండబట్టే కళలు ఇంకా అంతరించిపోకుండా ఉన్నాయన్నారు. టూరిజనుని కూడా సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిరచారు. కర్ణాటక సంగీతాన్ని కృష్ణవేణి సంగీత నీరాజనం ద్వారా ప్రజలకు తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని కేంద్రమంత్రి, నటుడు సురేష్ గోపి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలియజేశారు. "విజయవాడకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్టు ఉంది. నన్ను ఒక కళాకారుడుగా, నటుడుగా ఆంధ్ర ప్రజలు ఎప్పుడు స్వాగతిస్తున్నారు. కర్ణాటక సంగీతాన్ని విజయవాడ నగర వాసులకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉంది. అన్నమచార్య, త్యాగరాజు, రామదాసులాంటి వ్యక్తులు ఈ గడ్డమీద పుట్టారు. అహోబిలం, కేరళ, మైసూర్ కూడా సంగీత నీరాజనం లాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జానపద కళలకు, ఇండియన్ కల్చర్‌కు, సంస్కృతి సాంప్రదాయాలు పెద్దపీఠం వేశారు" అని తెలిపారు. "సంగీత ప్రియులకు ఇది ఒక శుభ పరిణామం. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలి. రాబోయే జనరేషన్స్‌కు కర్ణాటక సంగీతం గురించి నేర్చుకోవడం చాలా అవసరం. మైసూర్‌లో జరిగే సుగంధ సంగీత ఫెస్టివల్ కూడా ఎంతో వైభపేతంగా జరిగింది. ఈ మూడు రోజులు పాటు జరిగే కర్ణాటక సంగీతంలో పాడేవారికి, శ్రోతలకి అందరికీ మన హిస్టరీ వేల్యూస్ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని కేంద్రమంత్రి వెల్లడిరచారు. కృష్ణంరాజుతో కలిసి అంతిమ తీర్పులో నటించాను అంటూ ఈ సందర్భంగా చెప్పిన కేంద్రమంత్రి.. తెలుగులో సినిమా డైలాగులు చెప్పారు. తెలుగులో సాగర సంగమం, శంకరాభరణం ఈ రెండు చిత్రాలు కర్ణాటక సంగీత స్థాయిని పెంచాయన్నారు. సోమయాజులు పాడిన పాటలు ఎంతో మనసుకు హద్దుకొని ఉన్నాయి అంటూ బ్రోచేవారెవరు రా పాటను పాడి వినిపించారు కేంద్రమంత్రి సురేష్ గోపి. కాగా.. మూడు రోజుల పాటు కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం సాగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి సురేష్ గోపి, రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్‌తో పాటు.. ఏపీ సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి, ఏపీ టూరిజం డవలప్ మెంట్ కార్పొరేషన్ ఎం.డి అమ్రపాల్ పాల్గొన్నారు.

# పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం




**తిరుపతి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం కోసం భూసేకరణ పనులకు రైల్వే శాఖ అనుమతిచ్చింది. 88 కిలోమీటర్ల దూరం కలిగిన ఈ రైల్వే లైనుకు 189 హెక్టార్ల భూములను సేకరించాల్సి వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెన్నై రైల్వేజోన్‌లో పుత్తూరు-అత్తిపట్టుతో పాటు 185 కిలోమీటర్ల దిండివనం-తిరువణ్ణామలై, 36కిలోమీటర్ల మోరంపూర్-ధర్మపురి,41 కిలోమీటర్ల మన్నార్‌గుడి-పట్టుకోటై, 52 కిలోమీటర్ల తంజావూరు- పట్టుకోటై లైన్ల భూసేకరణకు రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. చెన్నై హార్బర్‌లో ఎగుమతులు, దిగుమతుల వత్తిడి ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయంగా అత్తిపట్టు హార్బర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. బళ్లారి నుంచి ఎగుమతయ్యే ఇనుప ఖనిజాన్ని భవిష్యత్తులో అత్తిపట్టు హార్బర్‌కు మళ్లిస్తారు. ఈ కొత్త రైల్వే మార్గం నారాయణవనం, పిచ్చాటూరు,నాగలాపురం మండలాల మీదుగా అత్తిపట్టుకు చేరుతుంది. ఈ కొత్త రైలు మార్గం రూపుదాల్చితే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

# ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ నుండి వైద్య పరికరాలు, ఆహార వాహనం విరాళం






ఎల్ఐసీ, ఎస్సీజెడ్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్, భగవాన్ మహావీర్ మెమోరియల్ ట్రస్ట్‌కు వైద్య పరికరాలను అందజేస్తున్న దృశ్యం

**హైదరాబాద్,డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** హైదరాబాద్‌లోని భగవాన్ మహావీర్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ నుండి శుక్రవారం కార్డియోసేవ్ హైబ్రిడ్ ఆటోమేటిక్ వైద్య పరికరాలను అందుకుంది. ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ఈ పరికరాలను మహావీర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మహేంద్ర కుమార్ రంకాకు అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్ర కుమార్ రంకా మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ తక్కువ ఛార్జీలతో ఆసుపత్రిని నడుపుతూ ప్రజలకు వైద్య సేవలందిస్తోందని వివరించారు. కార్డియాలజీ విభాగాన్ని ఇటీవల పునరుద్ధరించడమే కాకుండా వైద్య బృందాన్ని కూడా బలోపేతం చేశామన్నారు. ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా వైద్య పరికరాల స్పాన్సర్‌షిప్ చాలా సకాలంలో వచ్చిందని, రోగులకు మెరుగైన వైద్య సంరక్షణ అందించడంలో సహాయ పడుతుందని ఆయన అన్నారు. కొత్త వైద్య పరికరాలను కొనుగోలు చేయడానికి నిధులు సమకూర్చినందుకు మేనేజింగ్ ట్రస్టీ సునీల్ పహాడే ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో జరిగిన మరో కార్యక్రమంలో పునీత్ కుమార్, హరే కృష్ణ ఉద్యమం వారు తాము వండిన ఆహారాన్ని రవాణా చేయడానికి ఉపయోగించే వాహనాన్ని అందజేశారు. హెచ్‌కెఎం వైస్ ప్రెసిడెంట్ మహావిష్ణు దాస హరే కృష్ణ ట్రస్ట్ తరఫున వాహనాన్ని స్వీకరించారు. 2009 నుండి ట్రస్ట్ పేదలకు ఆహారాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. ఆహార పంపిణీ తమ ట్రస్ట్ యొక్క ముఖ్య కార్యకలాపాలలో ఒకటని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎల్ఐసికి చెందిన సీనియర్ అధికారులు జిబివి రామయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ని నిర్బంధాలు ఎందుకు?

- రాష్ట్రంలో నియంతృత్వ పాలన : హరీశ్‌రావు



**హైదరాబాద్,డిసెంబర్ 6(నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండిరచారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

- తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం
- పలు ప్రాంతాల్లో జోరు వానలకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబర్6 (నినాదం న్యూస్):** దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడిరచింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వీణ అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ రోజుల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండిరచిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

## తిరుమలలో పెరిగిన రద్దీ

**తిరుమల,డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ క్యూలైన్ వరకు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న శ్రీవారికి 21,560 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.97 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా తిరుపతిలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి అమ్మవారు మహారాణీ అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో జె.శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.



**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | బోయిని నవీన్ కుమార్, బోయిన రవీందర్, నీల రాజయ్య/ NHL01110010607/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్-505001, కరీంనగర్, పి.ఓ. ఆరేపల్లి, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మండలం, ఆరేపల్లి రెవెన్యూ గ్రామం, తీగలగుట్టపల్లి గ్రామం, చంద్రపురి కాలనీ వద్ద ఉన్న 83.33 చ.గ.లు లేదా 69.99 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.120/1 ఇం.నెం. 4 69/23/14. హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఇ.నెం. 4-69/23/13/2 గల ఇల్లు, పడమర: ఇతరుల యొక్క ఇ.నెం. 4-69/23/14/1 గల ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు. | 26-08-2024 & Rs.325578/- | 03-12-2024 |

తేది: 07.12.2024, ప్రదేశము: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవంగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | అసలైన స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | అంగడి అనిత, అంగడి కనకయ్య & షేలసాగరం వెంకటేష్/ NLAP0111009347/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-502279, మెదక్, మార్కూక్ పిఓ, ములుగు, వాటర్ ట్యాంక్ దగ్గర, సిద్దిపేట జిల్లా, మార్కూక్ మండలం, మార్కూక్ గ్రామంలోని, సర్వేనెం. 921/సి తో గల యావదాస్తి. | 19-12-2023 & Rs.5,17,078/- | 05-12-2024 |

తేది: 07 డిసెంబర్, 2024
ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్
సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
రీజినల్ ఆఫీస్ నార్త్, రికవరీ సెక్షన్, హైదరాబాద్,
ఇ-మెయిల్: recrohyd@canarabank.com
**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందలి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు. మా పేరున మీ ద్వారా అమలు పరచిన సంబంధిత పత్రముల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్‌లో మరింత వివరంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేసి క్రింద తెలిపిన రుణము/రుణసదుపాయములను పొందినారు. కాని నిర్ధారించిన నియమనిబంధనల ప్రకారం మీ రుణములను విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మొత్తము రుణములను చెల్లించి విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసును మేము మీకు జారీ చేయడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీతలు/హామీదారుల పేరు/ బ్రాంచ్ & ఎన్‌పిఎ తేది | రావల్సిన బకాయి మొత్తం | సెక్యూరిటీ ఆస్తుల వివరాలు |
|---|---|---|---|
| 1 | చిక్కడపల్లి (13003): 1. శ్రీ బి. ఫణి శ్రీరామ్ తండ్రి బి. నాగేశ్వర్ రావు ఇం.నెం. 8-2-693/2/3/సి/5/1 మిథిలా నగర్ రోడ్ 12 ఖైరతాబాద్, హైదరాబాద్ తెలంగాణ 500034. (రుణగ్రహీత). 2. శ్రీమతి బొడ్డేటి శిరీష భర్త బి. ఫణి శ్రీరామ్ ఇం.నెం. 8-2-693/2/3/సి/5/1 మిథిలా నగర్, రోడ్ 12 ఖైరతాబాద్, హైదరాబాద్ తెలంగాణ - 500034. (రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 23.11.2024, డిమాండ్ నోటీసు తేదీ: 28-11-2024 | రూ. 75,09,184.00/- (రూపాయలు డెబ్బై ఐదు లక్షల తొమ్మిది వేల నూట ఎనభై నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు | ఆస్తి షెడ్యూల్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (పూర్వపు రంగారెడ్డి జిల్లా), కుత్బుల్లాపూర్ మండలం, కొంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ క్రింద ఉన్న ఎ.2.20 గుం.ల విస్తీర్ణము గల సర్వే నెం. 105/ఎ గల భూమి, ఎ.2.20 గుం.లలో 43 చ.గ.ల అవిభాజ్య వాటా భూమి మరియు 80 చ.అ.ల విస్తీర్ణము గల ఒక కార్ పార్కింగ్ యొక్క ఒక్కొక్క వ్యక్తిగత ఫ్లాట్‌తో పాటు 2197 చ.అ.ల (కార్పెట్ ఏరియా- 1333 చ.అ.లు, బాల్కనీ ఏరియా- 116 చ.అ.లు, కట్టుబడి ప్రదేశం- 1569 చ.అ.లు, కామన్ ఏరియా- 628 చ.అ.లు) కట్టుబడి ప్రదేశముతో "బెక్కన్ లైఫ్ స్టైల్"లోని బ్లాక్ నెం.ఎ, మొదటి అంతస్తు (వెస్ట్ ఫేసింగ్)లో సగం పూర్తి అయిన నివాస ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: గార్డెన్ సొసైటీకి చెందిన సర్వే నెం. 105ఎ (భాగము)లోని వ్యవసాయ భూమి, తూర్పు: సత్యనారాయణ రాజుకి చెందిన సర్వే నెం. 105ఎ (భాగము)లోని వ్యవసాయ భూమి, పడమర: దక్షిణం వైపున స్వీకర్-ఉప్కార్‌కు పోవు కో 20 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. త్రైపాక్షిక ఒప్పందం అమలు చేసిన తేది: 21.10.2022. CERSAI వివరాలు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400065534081, అస్సెట్ ఐడి: 200066465441. |
| 2 | చిక్కడపల్లి (13003): 1. శ్రీ బి. ఫణి శ్రీరామ్ తండ్రి బి. నాగేశ్వర్ రావు ఇం.నెం. 8-2-693/2/3/సి/5/1 మిథిలా నగర్ రోడ్ 12 ఖైరతాబాద్, హైదరాబాద్ తెలంగాణ 500034. (రుణగ్రహీత). 2. శ్రీమతి బొడ్డేటి శిరీష భర్త బి. ఫణి శ్రీరామ్ ఇం.నెం. 8-2-693/2/3/సి/5/1 మిథిలా నగర్, రోడ్ 12 ఖైరతాబాద్, హైదరాబాద్ తెలంగాణ - 500034. (రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 23.11.2024, డిమాండ్ నోటీసు తేదీ: 28-11-2024 | రూ.84,93,437/- (రూపాయలు ఎనభై నాలుగు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల ముప్పై ఏడు) మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు | ఆస్తి షెడ్యూల్: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (పూర్వపు రంగారెడ్డి జిల్లా), కుత్బుల్లాపూర్ మండలం, కొంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ క్రింద ఉన్న ఎ.2.20 గుం.ల విస్తీర్ణము గల సర్వే నెం. 105/ఎ గల భూమి, ఎ.2.20 గుం.లలో 60 చ.గ.ల అవిభాజ్య వాటా భూమి మరియు 80 చ.అ.ల విస్తీర్ణము గల ఒక కార్ పార్కింగ్ యొక్క ఒక్కొక్క వ్యక్తిగత ఫ్లాట్‌తో పాటు 2398 చ.అ.ల (కార్పెట్ ఏరియా- 1120 చ.అ.లు, బాల్కనీ ఏరియా- 452 చ.అ.లు, కట్టుబడి ప్రదేశం- 1712 చ.అ.లు, కామన్ ఏరియా- 686 చ.అ.లు) కట్టుబడి ప్రదేశముతో "బెక్కన్ లైఫ్ స్టైల్"లోని బ్లాక్ నెం.ఎ, 3వ అంతస్తు (వెస్ట్ ఫేసింగ్)లో సగం పూర్తి అయిన నివాస ఫ్లాట్ నెం. 312 యావదాస్తి. సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: గార్డెన్ సొసైటీకి చెందిన సర్వే నెం. 105ఎ (భాగము)లోని వ్యవసాయ భూమి, తూర్పు: సత్యనారాయణ రాజుకి చెందిన సర్వే నెం. 105ఎ (భాగము)లోని వ్యవసాయ భూమి, పడమర: దక్షిణం వైపున స్వీకర్-ఉప్కార్‌కు పోవు కో 20 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. త్రైపాక్షిక ఒప్పందం అమలు చేసిన తేది: 21.10.2022. CERSAI వివరాలు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి: 400065539455, అస్సెట్ ఐడి: 200066471087. |

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయములతో మీ నుండి రావల్సిన పైన తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించుటలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో, సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. తదుపరి మా ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఏవైన లావాదేవీలు జరుపుటకు మిమ్మల్ని నిషేధించినారు. అంతేగాక సదరు చట్టము మరియు/లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించు ఏవేని ఇతర హక్కులకు భంగం కలగకుండా జారీ చేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరిగా తెలిసిన మీ చిరునామాలకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# సూరారంలో ఘనంగా కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలు

- పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి దుస్తులు అందజేసిన కొలను హనుమంత రెడ్డి






**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 129 సూరారం డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లో కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సత్కరించి దుస్తులను అందజేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న గృహజ్యోతి పథకం, 500 రూ గ్యాస్ సిలిండర్ వంటివి పేదప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి - కార్పొరేటర్ పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, రజాక్, శ్రీశైలం యాదవ్, కృష్ణారెడ్డి, శివ నాయక్, అబ్బు, సజ్జు, బబ్లు, జగన్, శివ, గురు, షఫీ మరియు మహిళ నాయకురాలు అన్నపూర్ణ, అంజలి, మౌనిక, పవని, ఈశ్వరి, అచ్చమ్మ పాల్గొన్నారు.

# అనగారిన జీవితాల్లో అక్షర జ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్

- ఏబీవీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ పారామెడికల్ కళాశాలలో వర్ధంతి




**చేవెళ్ల డిసెంబర్6 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ళ నగర కార్యదర్శి మహిపాల్ ఆధ్వర్యంలో చేవెళ్ల లోని బాబు జగ్జీవన్ రావు పారామెడికల్ కళాశాలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అనంత రం ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ బిజెఆర్ కళాశాల అధ్యాపకులు నర్సింగ్ రావు శంషాబాద్ విభగ్ కన్వీనర్ కల్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు భరిస్తూ చదువుకుంటూ ప్రపంచ మేధావుల్లో ఒకరిగా నిలుస్తూ పేదల పాలిట ఆశాజ్యోతి, భవిష్యత్తు కాంతి అసవనత్వమే చీకటిని చీల్చిన అణగారిన వర్గాల్లో వెలుగుల వేకువ అన్నారు. అందరూ ప్రపంచ రాజ్యాంగ చరిత్రని అవలోహించాలని,సూచించారు. భారత తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. 1956 డిసెంబర్ 6న మరణించారని తెలిపారు . దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నాయకుడిని ఎన్నుకునే విధంగా ఓటు హక్కును కల్పించారు దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తూ భారత అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి తన వంతుగా కృషి చేశారు. దేశంలో ఉండే విద్యాశాఖ న్యాయశాఖ పోలీస్ వ్యవస్థ వైద్యులు ఏ విధంగా పనిచేయాలని అక్కడ మనకుండే హక్కుల గురించి తెలియజేస్తూ రాజ్యాంగంలో రచించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నితీష్ రెడ్డి, హరికిష్ణ, ప్రేమ్ కుమార్, శివశంకర్, ఆకాశ్ , వెంకటేష్, పాల్గొన్నారు



## తప్పులు లేకుండా సర్వే డేటా ఎంట్రీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**మల్లాపూర్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):** తప్పులు లేకుండా సర్వే డేటా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్ లైన్ లో నమోదు చేసిన ఎంట్రీ డేటా ను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు. అలాగే వార్డులో ఉండాల్సిన డేటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితా మళ్లీ యథావిధిగా వార్డు వారీగా సరి చేసి ఈ రోజు (శుక్రవారం) పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో వీర్ సింగ్, ఎంపీడీఓ జగదీష్, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సేలం వెంకట నర్సిరెడ్డి**



**వైరా డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సమానత్వం న్యాయం, హక్కులు కోసం పోరాడిన గొప్ప నాయకత్వం కలిగిన వ్యక్తి బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు(నాగి), పణితి శ్రీను, దార్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, తెళ్ళూరి వీరయ్య, వేల్పుల భరత్, బండారు తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, షేక్ అన్సర్, సుధాకర్, రూప్లా, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**కారేపల్లి డిసెంబర్ 6 నినాదం న్యూస్** కారేపల్లిలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబుసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ అందరి వాడని, అన్ని జాతులు, వర్గాల అభున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఆదెర్ల రాములు, సోమందుల నాగరాజు, ఆదెర్ల రామారావు, పీరయ్య, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), హానీఫ్,పప్పుల నిర్మల, షంషుద్దీన్, తొగరు శ్రీను, పీఆర్టీయునాయకులు బాలిన వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశిదారు పట్టివేత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఇమ్రాన్ నజీర్ బేగ్ మహారాష్ట్రకు చెందిన దేశిదారు మద్యాన్ని తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి మాట్లాడుతూ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదిలాబాద్ మరియూ జిల్లా ఎక్సైజ్ అధికారి




కుమ్రం భీమ్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేయడం జరిగింది తనిఖీల్లో భాగంగా హీరో హెచ్ఎఫ్ డీలక్స్ వాహనంపై దేశీదారు తరలిస్తున్న ఇమ్రాన్ నజీర్ భేగ్ ను అదుపులోకి తీసుకోని 198 దేశీదారు 90మి.లీ. బాటిల్లను, హెచ్ఎఫ్ డీలక్స్ వాహనాన్ని స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## మధ్యాహ్న భోజన వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

**- ఎంఇఒకు వినతి**

**కారేపల్లి డిసెంబర్ 6 నినాదం న్యూస్** మధ్యాహ్న భోజన వర్కర్లకు కాంగ్రెస్ ఎన్నికల హామీని అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కారేపల్లి మండల మధ్యాహ్న భోజన వర్కర్లు ఎంఈవో జయరాజ్‌కు వినతిపత్రం అంజేశారు. ఈసందర్బంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్లకు అరకొరగా గౌరవ వేతనాలు, పెండిరగ్ బిల్లులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మధ్యాహ్న భోజవ వర్కర్ల సమస్యలపై ఈనెల 16,17 తేదీలలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మేదరి మంగుతాయి, ఎం.స్వరూప, విక్టోరియా, కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు రాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**ఆళ్లపల్లి డిసెంబర్ 6 నినాదం న్యూస్** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముందస్తుగా అనంతోగు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అదనపు నూతన తరగతి గదుల కొరకు 1 కోటి 80 లక్షలతో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు 82 లక్షల 50 వేలు, 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పాతూరు నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి, పాతూరు బీటీ రోడ్డు కలవర్టు పనులకు రూ.1 కోటి 25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్కోడు మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్రకమల పుష్పగుంచం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు రాజ్యమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామ నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతు రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు. నిరుపేదఅట్టడుగున ఉండి బడుగు బలహీన అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ అందజేస్తుందని అన్నారు. అందరి కష్టంతో ఎన్నికలలో విజయకేతనం ఎగురవేశామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో మూడు రంగుల జెండా మోసి పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని వారికి ఉన్నత గౌరవం కల్పిస్తానని రానున్న పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించి వారిని గెలిపించే బాధ్యత మాదని అన్నారు. తదనంతరం రైతు వేదికల తాసిల్దార్ శకుంతల ఆధ్వర్యంలో 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ అనంతరం మహిళా శక్తి కొత్త సంఘాల ఏర్పాటుకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం సతీమణి




**వైరా డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** వైరా మండల పరిధిలోని కొలువై ఉన్న హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు స్వయంగా అన్నం వడ్డించి అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అని చెప్పి అన్నదానం చేసారు. మల్లు నందిని మల్లు నందిని మాట్లాడుతూ మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు అన్నదానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్న అని అన్నారు. ఈ అయ్యప్ప గుడి తమకు చాలా సెంటిమెంట్ అని తెలియచేస్తూ భట్టి ప్రతి సారి నామినేషన్‌కి వెళ్లే అపుడు ముందుగా ఇక్కడ పూజ చేసిన తర్వాతనే వెళ్లి నామినేషన్ వేస్తారని తెలియచేసారు. అందుకే మాకు మన వైరా అయ్యప్ప దేవాలయం చాలా సెంటిమెంట్ అని తెలియచేసారు. మల్లు నందినికి దేవాలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి రంగా జనార్దన్, ఫౌండర్ చైర్మన్ పెనుగొండ రామారావు, కొప్పురావూరి కృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ యాంద్రపూడి శివ శంకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## యాభై శాతం పూర్తికాని రుణమాఫీ

**- తెలంగాణ రైతు సంఘం**



**వైరా, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలు రుణమాఫీ లో ఏభై శాతం కూడా ఖమ్మం జిల్లా లో రైతు రుణమాఫీ కాలేదని రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా మండలం గన్నవరంలో రైతు రుణమాఫీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్యమంత్రి కి లేఖలు రాశారు. రైతు రుణమాఫీ పోరు బాట కార్యక్రమం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రారంభించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు. లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయిందని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగుపర్చే ప్రయత్నం అన్నారు. ఖమ్మం జిల్లాలో బ్యాంకు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసే బాధ్యత జిల్లా నుంచి ఉన్న ముగ్గురు మంత్రులు తీసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,సాగునీటి సంఘం మాజీ చైర్మన్ వేమిరెడ్డి కొట్టి రెడ్డి, మాజీ సర్పంచ్లు విజయలక్ష్మి, బాణాల వెంకట్రావమ్మ ,రైతు సంఘం నాయకులు శీలం వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కారుమంచి జయరాజు , సత్యం రైతులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** కోమురం భీం అసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన, తిర్యాణి, సిర్పూర్ టి లోని పెదబండ ఫారెస్ట్ నర్సరీలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిఎఫ్ఓ కార్యాలయంలోని ఏవో వెంకట కృష్ణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలవుతున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఫారెస్ట్ అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. వేతనాలు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించలేని పక్షంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనం ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్,ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సంఘమిత్ర, కార్మికులు శంకరమ్మ,మీనాక్షి,తార, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసే వారిపై చర్యలు

**- అఖిల భారత యాదవ మహాసభ సమావేశంలో వక్తలు**

**మల్లాపూర్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):** అఖిలభారత మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అఖిల భారత యాదవ మహాసభ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా బాడీ ఆదేశాల మేరకు మల్లాపూర్ మండలంలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పాలమూరు మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన కార్యదర్శి బైరి రాకేష్ ఇతర సంస్థలకు సహకరించి నందున మహాసభ మండల ప్రధాన కార్యదర్శి పదవిని తొలగించి వారు వసూలు చేస్తున్న 200 సభ్యత్వ రుసుము, ఆ సంఘంతో అఖిలభారత యాదవ మహాసభకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మండలంలో కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎట్టెం మల్లేష్ యాదవ్ (రాఘవపేట్), ఉపాధ్యక్షులుగా పంచతి చిన్న మల్లయ్య( సాతారం), అరికెల గంగారెడ్డి యాదవ్ (వేంపల్లి) నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఉపాధ్యక్షులు సతీష్, శ్రీను, గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజా గంగారాం, అన్ని గ్రామాల యాదవ సంఘాల సమక్షంలో నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్ మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల కోసం పదవుల కోసం కొత్త సంఘాలు ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, యాదవ సంఘాలు వారి దగ్గర సభ్యత్వం తీసుకొని మోసపోవద్దని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జాతీయంగా 100 సంవత్సరాలుగా ఏనాడు డబ్బులు వసూలు చేయలేదు అన్నారు. మండల అధ్యక్షులు సంఘ గంగారాజం యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తొందర్లోనే గ్రామ కమిటీలు మండల యువజన కమిటీ వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులు, అశోక్, మహేందర్, సందీప్, నర్సయ్య, గంగ మల్లయ్య, హరీష్, శ్రీను నాగరాజ్, రాజేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రంలో డీసీవో తనిఖీ



**కారేపల్లి డిసెంబర్ 06 నినాదం న్యూస్** కారేపల్లి మండలం విశ్వనాధపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి గంగాధర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రాన్ని వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యంను తుర్పాల పడుతుండటంతో దానిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యంను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసి ఆన్‌ల్కైన్ చేసిన వెంటనే రైతుల ఖాతాలలో పైకం మద్దతు ధర రూ.2320 తోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ పైకం రూ.500 జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలన్నారు. విశ్వనాధపల్లి హైస్కూల్‌లో ఎండీఎం తనిఖీ విశ్వనాధపల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని మండలస్పెషల్ ఆఫీసర్ అయిన డీసీవో గంగాధర్ తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల నిల్వ గదులను పరిశీలించారు. మరుగుదొడ్ల కలియతిరిగి వాటిని వినియోగం, శుభ్రత విద్యార్థులతో మాట్లాడారు. పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డీసీవో వెంట ఎంఈవో జయరాజు, హెచ్ఎం పద్మావతి, సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, ఎస్.కె.యాకూబ్ పాషా, రైతులు వడ్డె విఠల్‌రావు, వడ్డె కోటయ్య, చిలుముల వెంకటయ్య, వడ్డె రవి ఉన్నారు.

## స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

**- కొమరం భీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా భర్తీ అయిన పోలీస్ సిబ్బందికి అసిఫాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు 15 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి శారీరక దారుఢ్యం కోసం, మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా కోసం ఈ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, వెహికల్ తనిఖీల్లో తీసుకోవలసిన, మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీలు, ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని దశలవారీగా ప్రతి ఒక్క సిబ్బంది పూర్తి చేయవలసి ఉంటుందని తెలియజేశారు. మొదటి విడతలో భాగంగా 56 మంది శిక్షణ పొందుతున్నట్లు కూడా తెలియజేశారు.

శిక్షణ ఇచ్చుటకు గాను ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఆర్ఎస్ఐలను నియమించినట్లు తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం ద్వారా విజయం సాధించే అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటే అది ఎన్నో సవాళ్లతో కూడుకున్నది కాబట్టి పోలీసులు ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్.ఐ ఎంటిఓ అంజన్న, ఆర్ఎస్ఐలు కిరణ్, సందీప్, రాజేష్, లవన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణంలో కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ వాడాలి

**- వశిష్ట మోటార్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి**




**కోదాడ, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను కొనుగోలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో బైపాస్ సమీపంలో అక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వశిష్ట మోటార్స్ ఈవీ బైక్ షోరూంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్స్ కొనుగోలు చేసే వాహనదారుల కోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేసింది అన్నారు ప్రభుత్వం కల్పించిన రాయితీలను ఈవి వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యత కలిగిన ఎలక్ట్రికల్ వెహికల్స్ ను విక్రయించి వశిష్ట మోటార్స్ పేరు తెచ్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, రమేష్, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నాయకులు చేపల భాస్కర్వశిష్ట మోటార్స్ షోరూం యజమాని అక్కి కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో రూట్ మార్చ్





**చౌటుప్పల్,డిసెంబరు 6(నినాదంన్యూస్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, చౌటుప్పల్ పోలీస్ సిబ్బందితో రూట్ మార్చ్ ప్రోగ్రాం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సీఐ మన్మథకుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించడానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో రూట్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 30మంది, సివిల్ పోలీసులు 20 మంది మొత్తం 50మందితో పట్టణంలో రూట్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి వలిగొండ క్రాస్ రోడ్,తంగడపల్లి క్రాస్ రోడ్‌నుండి బస్టాండ్ మీదుగా చిన్న కొండూరు రోడ్డు నుండి శివాజీనగర్ బీసీ కాలనీలో లాంగ్‌మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపిడి యాక్షన్ ఫోర్స్ ఇంచార్జ్ వినోద్ ఆర్ఎఎఫ్ కమాండెంట్ వినోద్,పిఎస్ పూజేరి,ఆర్ఐ బి.రాజు ఆర్ఐ,ఎస్సైలు కనకటి యాదగిరి, కృష్ణమల్, యాదవరెడ్డి, ఎఎస్సైలు కరుణాకర్, జానయ్య, సిబ్బంది పాల్గొంటారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరికి రిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)**




భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాసింపల్లిలో ఈ నెల 4న జరిగిన హత్యాయత్నం ఘటనలో ఇద్దరిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4న కాసింపల్లికి చెందిన ఓ పెండ్లి భరత్‌లో జోరు రాజ్ కుమార్, జోరు సంతోష్‌లు పుట్ట సాగర్ అనే వ్యక్తితో గొడవపడ్డారు. ఈ క్రమంలో పుట్ట సాగర్ వారి నుంచి తప్పించుకుని సమీపంలోని పుట్ట రవీందర్ ఇంటివైపు వెళ్లాడు. అయితే పుట్టసాగర్‌ను రవీందర్ దాచిపెట్టాడని బావించిన జోరు రాజ్‌కుమార్, సంతోష్‌లు కత్తితో పొడిచి చంపే ప్రయత్నం చేశారు. పుట్ట రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణచేపట్టగా జోరు రాజ్‌కుమార్, జోరు సంతోష్‌లను నిందితులుగా తేలడంతో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. పెండ్లి భరత్‌లలో ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## హామీలే అడుగుతున్నాం.. రెగ్యులరైజ్ చేయండి


**- సమగ్ర శిక్ష ఉద్యోగులు**



**నూతనకల్ డిసెంబర్ 6 నినాదం న్యూస్** ముఖ్యమంత్రి రేవంత్ సార్ మీరు ఎన్నికలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలే అమలు చేయాలని మీకు విన్నవించుకుంటున్నామని మండల కేంద్రంలోని శుక్రవారం నాడు ఎంఆర్సి కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు శాంతియుత రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ గత ఏడాది క్రితం పిసిసి అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికి తమను గుర్తించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏడాది కాలంలో అనేకసార్లు కలిసి న్యాయం చేయాలని వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదని వాపోయారు. ఉపాధ్యాయ సంఘం డిటిఎఫ్ మండల అధ్యక్షుడు యాదగిరి,వెంకన్న టిపిటిఎఫ్ సీనియర్ నాయకుడు విద్యాసాగర్ సంఘీభావం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మండలం అధ్యక్షుడు వీరస్వామి, వివిధ బాధ్యులు పద్మ, శ్రీనునాయక్, లింగస్వామి, జానకి రాములు, రవీందర్, రాజు,జ్యోతి, సంధ్యారాణి, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**చౌటుప్పల్,డిసెంబరు 6(నినాదంన్యూస్):**



ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ప్రతి రైతు దగ్గర 100 ధాన్యం బస్తాలకుగాను 4 బస్తాలపైనా తరుగు తీస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేసి దోషులపై సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్‌యాదవ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నేనా వద్ద బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్, నాయకులు ఎండీ జహంగీర్, గోవింద రవి, ఎండి. రియాజ్ పాషా, కాసారపు శ్రీనివాస్ ఎలిమినేటి నరసింహ వెంకటయ్య, చెట్టిపల్లి రాములు, చిరంజీవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి**



జ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొడిదూటి లక్ష్మణ్, ఎలిమినేటి నరసింహ, మాల మహానాడు నల్లవెల్లి సంజీవ నల్లవెల్లి, సదానందం, గాదరి జంగయ్య, కురుమేటి వెంకటరమణ, నల్ల కాశయ్య, దామర రామకృష్ణ ,ఊరే భాస్కర్ ,కొడిదొటి జంగయ్య, కంబాలపల్లి సైదులు, గోపి మాదిగ, లాయర్స్ ఫోరం బావుండ్లపల్లి చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శనీయుడు అంబేద్కర్ : మార్కెట్ చైర్మన్ తీగల**



**నూతనకల్ డిసెంబర్ 6 నినాదం న్యూస్** దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శం తీసుకోవాల్సిన అవసరం ఉందని యువతరం ఆయన అడుగుజాడల్లో నడవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మరికంటి అంబేద్కర్, సంజీవరెడ్డి ,రమా మల్లారెడ్డి, మధు, చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, రాజ బహుదూర్ రెడ్డి, చిరంజీవి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయం

**ఆర్మ్డ్ రిజర్వు అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** పోలీసు శాఖలో పని చేస్తున్న హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మ్డ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాల మేరకు జిల్లా అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాల యంలో హెూం గార్డుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డులు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. విధినిర్వహణలో హెూంగార్డ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని ఆయన కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని, నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లా హెూంగార్డులు పాల్గొన్నారు.



## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** జిల్లాలోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ టాస్క్ ద్వారా డిసెంబర్ నెలలో నిర్వహించే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఒక ప్రకటనలో కోరారు. టీఏఎస్‌కే అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను ప్రభుత్వం అకాడెమియా ల మధ్య సమన్వయాన్ని తీసుకు రావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతొ యువత ఉద్యోగాల సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యాలను టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్ నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతులకు డిగ్రీ పూర్తి చేసిన యువత ఈ నెల15 లోగా జిల్లా ఉపాధి కల్పన అధికారి జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## యువత స్వశక్తితో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**చింతపల్లి, డిసెంబరు 6 (నినాదం న్యూస్)** యువత స్వశక్తితో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో నిరుద్యోగ యువకులు ఆదిమళ్ళ శివ, శిరసవాడ శివ,లు ఏర్పాటుచేసిన హెూటల్ నిరుద్యోగను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఆహార పదార్థాల రేట్లు అందుబాటులో ఉండాలని, దాంతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం హెూటల్ యాజమాన్యం ఎమ్మెల్యే బాలునాయక్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్, కాసారపు శ్రీనివాస్, ఎండి రియాజ్ పాషా, ఎండి జహంగీర్, ఎలిమినేటి నరసింహ, గార్లపాటి వెంకటయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (నినాదం న్యూస్ )**



ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని ఆయన కోరారు. రాజీమార్గమే రాచమార్గమని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీస్ స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాల కలకలం






**- విత్తన దుకాణం ఎదుట రైతుల ఆందోళన**
**- నకిలీ విత్తనాలను అరికట్టేదెవరు?**
**- అయోమయంలో రైతులు**

**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 06 (నినాదం న్యూస్)** మరిపెడలో నకిలీ వరి విత్తనాలు కలకలం సృష్టించాయి..ఆరుగాలం కష్టపడి పంటలను పండిస్తున్న రైతుకు అధిక పెట్టుబడి పెట్టి దిగుబడి రాక ఇబ్బంది పడుతుంటే మరోవైపు నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సూర్య తేజ ఏజెన్సీ ఫర్టిలైజర్ షాపులో మరిపెడ మండలం వీరారం గ్రామ పంచాయితీ జీన్య తండకు చెందిన రైతులు బానోతు లాలు,వేంకన్నా వారం రోజుల క్రితం విత్తనాల బస్తాలను కొనుగోలు చేసి మండే కట్టారు. నాలుగు రోజులైనా మండే రాకపోవడంతో రైతులు వాటిని అదే బస్తాలో నింపి దుకాణ వద్దకు తీసుకువచ్చి నిలదీశారు. ఫర్టిలైజర్ షాప్ యజమాని నిర్లక్ష్యంగా దురుసుగా మాట్లాడుతూ కంపెనీ వారిపై కేసు పెట్టుకోవాలని మాకు ఎలాంటి సంబంధం లేదని కావాలంటే మాపై కూడా కేసులు పెట్టుకోమని సమాధానం ఇచ్చారు. దానితో మనస్థాపం చెందిన రైతు స్థానికులతో కలిసి ఆందోళనకు దిగారు. తాము బస్తకు రూ. 950 చెల్లించి కొన్న విత్తనాలు మొలకెత్తుకపోవడంతో నష్టపోయిన భాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం పంటల్లో కూడా నకిలీ విత్తనాలతో మోసపోయామని ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పక్షాన ఆలోచించి నకిలీ విత్తనాలను అరికట్టాలని వేడుకున్నారు.

## విక్రమ్ అకాల మృతి విచారకరం

**చింతపల్లి, డిసెంబర్ 6 (నినాదం న్యూస్)** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమళ్ళ వెంకయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడు విక్రమ్ అకాల మరణం చాలా విచారకరమని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా మృతుడు విక్రమ్ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉజ్జిని రఘు రామ్ రావు, గుండెబోయిన శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి గిరి, నాగమళ్ళ యాదగిరి, అదిరాల కృష్ణయ్య, గుండెబోయిన సైదులు, తుళ్ళ రమేష్, కంబాలపల్లి సైదులు, కంబాలపల్లి జంగయ్య, నారిమల్ల యాదయ్య, షేక్ ముబీన్, కంబాలపల్లి శేఖర్, ఉడుత మారయ్య, ఈద క్రిష్టపరి, కంబాళ్లపల్లి సోని,నర్సింహ , చెట్టిమళ్ళ యేసు, ఆనంద్,నాగార్జున, నారిమల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్కార్‌లో మహిళా సంక్షేమానికి పెద్దపీట

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 06 (నినాదం న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ 2 డిపో మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకం హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలు నాటి నుండి ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగం ద్వారా రూ. 3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని ఆయన వివరించారు. అంతే కాకుండా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ములుగు జిల్లాకి మంత్రి సీతక్క సహకారంతో బస్ డిపో మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టిన ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు.





# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి



**శంషాబాద్, డిసెంబర్ 6 (నినాదం) :** ఈ దేశం సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం సాధించాలి అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శంషాబాద్ మండలం, జూకల్ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జ్యోతి మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి స్వేచ్ఛాయుత జీవనం గడిపేందుకు అవకాశం కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక అసమానతులను నిర్మూలించి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప దిశాలి అన్నారు. ఆ రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లనే ప్రతి ఒక్కరికి విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో చోటు లభించిందని తెలిపారు. సామాజిక ఆర్థిక రుగ్మతలు తొలగిపోయి దేశం అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలంటే అంబేద్కర్ ఆలోచన విధానం ఒక్కటే మార్గమని అన్నారు. కావున ఆయన మార్గాన్ని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సవితారాణి, గీత, అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు కత్తుల సంపత్, కోడూరి శ్రీకాంత్, పవన్, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో
# అధ్యక్షుడిగా కూన శ్రీశైలం గౌడ్ విజయం




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** హిందూస్తాన్ మెషిన్ టూల్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసి తరుపున మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పోటీ చేసి హెచ్ఎంటి తెలంగాణ యూనియన్ సుదర్శన్ రావుపై విజయం సాధించారు. ఈ సందర్భంగా పూర్ణా శ్రీశైలం గౌడ్ కి కార్మికులందరూ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి : కూర వెంకటయ్య



**కొడంగల్ నినాదం, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** దౌల్తాబాద్ మండలంలోని దేవర్ ఫస్లాబాద్ గ్రామంలో డా"బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల సంఘం ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి పౌరుడు కృషిచేయాలన్నారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అందరికీ అన్నిరకాలుగా సమాన అవకాశాలు దక్కుతున్నాయన్నారు. తమ హక్కులు సాధించుకునేందుకు ప్రతిఒక్కరూ నిరంతరం రాజీలేని పోరాటం చేయాలని, అంబేద్కర్ సూచనలను పాటించాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రామన్ రాములు,చెన్నప్ప, నెల సాయిలు, జతగల ఆశప్ప, కాశమ్మ, నెల్లి కిష్టప్ప, మాది లాలప్ప, పకీరప్ప, మహిపాల్, దస్తప్ప, దాసప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల అంబేద్కర్‌కు ఘన నివాళి



**కొడంగల్ నినాదం, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అందరివాడు అంబేద్కర్**
**-యు.రమేష్ బాబు, కృష్ణంరాజు**

అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణంరాజు లు మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితం, ఆయన ఆలోచన విధానం, నేటి యువతకు ఆదర్శనీయమనీ కొనియాడారు. వెనకబడిన అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించి అందరివాడయ్యాడనీ గుర్తుచేశారు. యువత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలనీ, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. అంబేద్కర్ సంఘాల నాయకులు ఆయా గ్రామాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

- ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల డిసెంబర్6 నినాదం న్యూస్) :** అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ దేశ భవిష్యత్తు పునాదుల కోసం ఆయన ఎంతో చెమటోడ్చి భారతదేశానికి ఒక దిక్సూచిని అందించిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన కల్పించిన హక్కుల ద్వారానే ఈ దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని గుర్తుచేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అడుగుజాడల్లో నేటితరం యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు. మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ వాజిద్. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి వినోద్, యు.వెంకటేష్, ఖాజమోనొద్దీన్, వై రామచంద్రయ్య, ఎండీ హనీఫ్, ఎండీ ఫహీం, బుర్ల మాణిక్యం, యు రవీందర్ బీరప్ప, చాకలి వెంకటేష్, ఎర్రవల్లి ప్రభాకర్, దుర్గేశ్ ఎండీ ఛాన్పాషా, వై సుధాకర్, చిన్న ఖాజమీయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**అల్వాల్, డిసెంబర్6 (నినాదం న్యూస్) :** రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. తదనతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం అందరూ నడుచుకోవాలని కోరారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద గల 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమంతో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ (గృహ నిర్బంధం) చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తూ తమ పాలన ప్రజా పాలన అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని ఆవేద వైద్యం చేశారు. ఆచరణకు సాధ్యం కానీ అబద్ధపు హామీలతో ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని తగ్గించలేరని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడాన్ని మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ వదలబోదని, ప్రభుత్వం పాలనను మరిచి ప్రజలను మాయచేయాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎమ్మెల్యే గృహ నిర్బంధం విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ం



# పోచమ్మ తల్లి దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలి

- స్పీకర్ ప్రసాద్ కుమార్



**శంషాబాద్, డిసెంబర్6 (నినాదం) :** పోచమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడలో బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, తద్వారా సన్మార్గంలో నడిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోచమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించినందుకు బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి యు ఐ ఎఫ్ సి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జులపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ బొబ్బిలి శేఖర్, డిసిసి అధికార ప్రతినిధి మైలారం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యేకు వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు వడ్డెర కులస్తుల పిల్లలకు గురుకుల పాఠశాలలో ఎటువంటి ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా సీట్లను కేటాయించడంతోపాటు, బండ క్వారీలు, క్రషర్లపై పూర్తిగా వడ్డెర కులస్తులకే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి బ్యాంకు కన్సల్టేషన్ లేకుండా వడ్డెర యువతకు లోన్లు ఇవ్వాలని, వడ్డెర కులస్తులకు రాజకీయంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెర కులస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, గౌరవాధ్యక్షులు పీట్ల మల్లేష్, వడ్డెర సంఘం సభ్యులు జెరిపేట్ రాములు, శ్రీను, యాది, కె. హన్మంతు, సిహెచ్.రాజు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం, సమానత్వం
# సాధనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి



**మాదాపూర్ (నినాదం) ప్రతినిధి :** శేర్లింగంపల్లి మండలం, సాయి నగర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చీటూరి అశోక్, సామాజికవేత్తలు, కార్మికులు, మేధావులు ప్రజా సంఘ నాయకులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేస్తుందన్నారు.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేసిన మహోన్నత నాయకుడు బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.. అలాంటి మహోన్నత వ్యక్తిని ఈ స్మరించుకోవడం మంచి సందర్భమని గుర్తు చేశారు..ఓ న్యాయవేత్తగా ఓ ఆర్థికవేత్తగా గొప్ప సంఘ సంస్కర్తగా ఓ రాజకీయవేత్తగా అన్నింటికీ మించి రాజ్యాంగ రూపకర్తగా పేరుపొందిన లీడర్ అని తెలిపారు. మహిళలు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని.. సామాజిక వివక్షను కుల వివక్షను నిర్మూలించడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని దుండ్ర కుమారస్వామి కొనియాడారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎన్నికైన వారికి
# శుభాకాంక్షలు తెలపిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి నూతనంగా ఎన్నికైన యువజన నాయకులను కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మౌనిష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షురాలు డప్పు పావని, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి, 126 డివిజన్ అధ్యక్షులు వేణు గౌడ్, 127 డివిజన్ అధ్యక్షులు సోహెల్, 128 డివిజన్ అధ్యక్షులు బాలు, 129 డివిజన్ అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు గురు, షఫీ, 130 డివిజన్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు శ్యామ్, 131 డివిజన్ అధ్యక్షులు అజిజ్లను కొలను హనుమంత రెడ్డి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా రావు , పద్మ రావు, భాస్కర్ రెడ్డి, హరికిరణ్, జీవన్ రెడ్డి, బెల్లం షామేల్, ఎం నర్సాగౌడ్, గుంజ శ్రీనివాస్, చాంద్ పాషా, పి గోపాల్, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, బి. టి శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, జగన్, మహిళ నాయకురాల్లు పాల్గొన్నారు.

# యువత సమాజ సేవలో ముందు ఉండాలి





**మహేశ్వరం, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** శాంతి భద్రత పరిరక్షణ సమాజ సేవలో యువత ముందుండాలని హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ జిల్లా మలక్ పేట్ నియోజకవర్గంలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏసిపి వెంకన్న నాయక్, సిఐ రాఘవేందర్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యుల, అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘజవుద్దీన్, సౌత్ జోన్ అధ్యక్షుల పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు సందర్భముగా పీస్ కమిటీ సభ్యులందరూ కు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. శాంతి భద్రతతో రానున్న పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నా రు. పీస్ కమిటీ సభ్యుల సహ కారం ఎంతో దోహదపడుతుంద న్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, సైదాబాద్ మలక్ పేట్ సంతోష్ నగర్, మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు, అభిమానులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- గృహ నిర్బంధంలో తన నివాసంలో అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి మనకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించిన మహా మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణే తమ ధ్యేయం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు రాజ్యాంగబద్ధంగా నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గృహ నిర్బంధం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌కు ఘన నివాళులు



**అల్వాల్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** భారత రాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చాల్సిన అవసరం ఉందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి నీ పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మల్లికార్జున నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, నరహరి, బైరు అనిల్, నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, అనిత, వాసు, కావాలి శ్రీనివాస్, భాను, హబీబ్ తదితరులు పాల్గొన్నారు

### క్రీడల్లో సత్తా చాటి తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తెచ్చిపెట్టాలి : సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** గోవాలో జరగబోయే 5వ నేషనల్ లాఠీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ నుంచి ఎస్.పి.ఆర్. గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, భూమ్స్ అకాడమీ జట్టు పాల్గొంటున్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొన డానికి బయలుదేరుతున్న సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యము ప్రదర్శించి విజేతలుగా నిలవాలని సూచించారు. ఆయా క్రీడల్లో తమ సత్తాను చాటి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అల్వాల్, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** వెంకటాపురం డివిజన్ లో అంబేద్కర్ నగర్ కాలనీ లో మెయిన్ రోడ్ దగ్గర, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందకుమార్ ఆధ్వర్యంలో 69వ డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సంజయ్ కుమార్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తదనంతరం సంజీవ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మిత తన ఆశయాలకు అనుగుణంగా అందరం నడుచుకుందామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ ,సాయికుమార్‌లి సుధాకర్, ముత్యాలు, సాయినాయుడు, రేవంత్ నాయుడు, సురేష్ కుమార్ ,రాము, మల్లేష్ యాదవ్ ,సుభాష్ కుమార్, ఉదయ్ కుమార్, కృష్ణ, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా వుంటా

- పట్టభద్రుల అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి
- కనీస వేతన చట్టం అమలుకు కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్):** మార్నింగ్ వాకింగ్ లో భాగంగా నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకింగ్ చేస్తూ పట్టభద్రులను కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈకార్యక్రమం అనంతరం ఆర్మూరు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని పట్టభద్రుల ఓటర్ అవగాహన కార్యక్రమానికి హాజరైన పట్టబద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని,ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని పట్టభద్రుల తరఫున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నరు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవు తున్నారని,ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్,ట్రస్మా ఆర్మూర్ ప్రెసిడెంట్ మల్లయ్య, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ప్రవీణ్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పి. సుందర్, పి. గోపి కృష్ణ , గణేష్, బబ్లు, రవికాంత్, విజయ్, ప్రకాష్, రామకృష్ణ ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగాలి

### -డాక్టర్ అంబేద్కర్ కు మానవ హక్కుల వేదిక ఘన నివాళి

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత కులాల, మైనారిటీల, స్త్రీల హక్కుల నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా జమ్మికుంట లో మానవ హక్కుల వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులందరూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. డాక్టర్ అంబేద్కర్ ఈ దేశాన్ని వివక్ష, అసమానతలు, హక్కుల ఉల్లంఘన లేని దేశంగా చూడాలని కలలు కన్నాడు. రాజ్యాంగం ద్వారా పౌరులందరికీ ప్రాథమిక హక్కులను, మైనారిటీలకు మత స్వేచ్ఛను, అణగారిన కులాల ప్రజలకు రాజకీయ, విద్యా, ఉద్యోగపరమైన రిజర్వేషన్లను అందించడంలో అంబేద్కర్ కీలక భాగస్వామిగా ఉన్నారు. మహిళలను హిందూకోడ్ బిల్లు ద్వారా సాంప్రదాయ అర్థ బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేయాలని కలలు కన్నారని అన్నారు. దేశంలో అసమానతలు, అణచివేతలు అంతమొందటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పడ్డ ఆరాటం చాలా గొప్పది. వారి జీవితం నిరంతర స్ఫూర్తిదాయకం అని తెలిపారు. 69 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన వారిలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్ తిరుపతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్, సభ్యులు మారముల్ల కిరణ్, చైతన్య, సదానందం, సమ్మయ్య, కొత్తూరి కుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరగబోయే మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల మహాసభల కరపత్రాలను రేగొండ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ జి. క్రాంతి కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.



## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గణిత ప్రతిభ పోటీలు

- గణిత శాస్త్రాన్ని పిల్లలు అధ్యయనం చేయాలి
- మండల విద్యాధికారి హేమలత

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** గణితాన్ని నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞాన వంతులు కావచ్చునని, గణిత శాస్త్రాన్ని అధ్యాయనము చేయడం పిల్లలు అలవాటుగా చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చే బోధన కొనసాగుతున్నదని ఉపాధ్యాయుల సూచనలు అనుసరించి విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత విద్యార్థులకు పిలుపునిచ్చారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగిశెట్టి జగదీశ్వర్ నిర్వహణలో, చిటికెన వేణు గారి సమన్వయము తో జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాల ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించగా జమ్మికుంట మండలం నుండి జె ఆశ్లేష, సిహెచ్ చందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఇల్లంతకుంట మండలం నుండి ఓ.గణేష్ ఇల్లంతకుంట.ఏ.హాసిని సిరిసేడు. ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఉభయ మండలాల నుండి ఎస్. పవన్ కుమార్ వావిలాల. ఎండి ముస్కన్ బాయ్స్ జమ్మికుంట ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకొనగ పి.పద్మారామ కేజీబీవీ ఇల్లంతకుంట, సి. హెచ్ ఈశ్వర్ గర్ల్స్ జమ్మికుంట. కె చందన కోరపల్లి,బిహాసిని కోరపల్లి, జి స్పందన కోరపల్లి, ఈ ఆకాంక్ష రాచపల్లి, బి అమర్నాథ్ కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) ప్రధానోపాధ్యాయులు.సదానందం , మద్రి అవినాష్, రావికంటి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి
- ఆయన సోదరుడు రవీందర్ రెడ్డి ప్రచారం

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్):** వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి రవీందర్ రెడ్డి అందజేశారు.. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రందలాయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.. రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు.. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు.చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన లక్ష్యం తో ఆయన ముందుకు వెళ్తున్నారని.ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకుఉచిత మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.నిరుద్యోగ వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.



## పరీక్షల పట్ల భయాందోళనలు ఫలితాలను తారుమారు చేస్తాయి


### -లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి

**కరీంనగర్, డిసెంబర్ (నినాదం న్యూస్ ):** వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది విద్యార్థినీవిద్యార్థుల్లో భయం మబ్బులు కమ్ముకొని, మన శక్తియుక్తులను, ఏకాగ్రతను మింగేస్తుందని, ఆందోళన మరింత పెరిగితే ఫలితాలు నిరాశాజనకంగా ఉండవచ్చని విశ్రాంత ప్రిన్సిపల్, కవి, రచయిత, కాలమిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షలు భయాందోళనలు అనే అంశం గూర్చి ప్రధాన వక్తగా మాట్లాడుతూ, పరీక్షల్లో సత్ఫలితాలు సాధించాలనే పాజిటివ్ ఒత్తిడి ఉండాలని, ఎవరితో పోల్చుకోవద్దని, నీకు నువ్వే పోటీ కావాలని, గత ఫలితాల కంటే నేటి ఫలితాలు మెరుగ్గా ఉండాలని సూచించారు. పరీక్షల్లో పూర్తిగా సెలబస్ చదివి సిద్ధంగా ఉండనపుడు మాత్రమే నెగెటివ్ ఒత్తిడి పెరిగి ఏకాగ్రత ఆవహిస్తుందని తెలిపారు. సమయ సద్వినియోగం, ప్రణాళికాబద్ధంగా చదవడం, మధ్య మధ్యలో కొద్ది నిమిషాలు రిలాక్స్ కావడం, పోషకాహారం తీసుకోవడం, అవసరం మేరకు 7 గంటలు నిద్ర పోవడం, ధ్యాన ప్రాణాయాలు చేయడం, కొద్ది సేపు ఇష్టమై సంగీతం వినడం, ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండడం, ఇష్టమైన వ్యక్తులతో కొంత సేపు మాట్లాడడం లాంటివి మనలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. లయన్ మహిళాసాధికారత జిల్లా చైర్ పర్సన్ లయన్ రాగి వందన నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిర్మల అధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో కళాశాల అధ్యాపకులు, కాళేశ్వరీ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కంది జ్యోతి, బొడ్ల రజని, లయన్ సరిత, లియో జిల్లా కొఆర్డినేటర్ లయన్ కె నవీన్, లియో క్లబ్ సభ్యులతో పాటు 300 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్‌ను రాగి వందన తదితరులు ఘనంగా సత్కరించారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

- ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు
- అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
- నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్



**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో డాఎం బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్ధించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ అని వారు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి వంశీ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ దళిత నాయకులు పర్లపెల్లి నాగరాజు మైనారిటీ నాయకులు మొహమ్మద్ సజ్జు పాతకాల సంపత్ మండల నాయకులు కవంపల్లి నవీన్ పాతకల ప్రవీణ్ రాచపల్లి శ్రీనివాస్ శనిగరపు మహేష్ రాచపల్లి కళ్యాణ్ చంద్రగిరి రజినీకాంత్ చెరుకు వసంత్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్):** జాతీయ పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 9 నుండి 13 వరకు డిల్లీలో జరుగనున్న 68 వ ఎస్.జి.ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అండర్ 17 బాలికల విభాగంలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి . రచన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. అదే విధంగా ఇటీవల అండర్ 17 బాలికల విభాగంలో హన్మకొండలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 68 వ బాలికల బాక్సింగ్ పోటీలో పారమిత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. రచన బంగారు 9 వ తరగతి చదువుతున్న పి. స్రిమిత రెడ్డి రజత పథకాలు సాధించారని తెలిపారు. ఈ నేపథ్యంలో బంగారు పథకం సాధించిన రచన డిసెంబర్ 9 నుండి 13 వరకు ఎస్ . జి ఎఫ్. ఐ వారి ఆధ్వర్యంలో డిల్లీలో నిర్వహించబోయే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్న ఏకైక బాలిక కావడం గర్వించదగిన అంశం.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థినిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, టి.యస్వి.రమణ, హనుమంతరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు రామక్రిష్ణ లు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్ )** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,న్యాయ కోవిదులు , ఆర్థిక వేత్త, అంటరానితనం, వివక్షపై పోరాటం చేసిన యోధుడు, రాజనీతిజ్ఞుడు, దళిత బహుజన వర్గాల ఆరాధ్యుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం రోజున 1వ డివిజన్ తీగల గుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి యువత అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. ఇట్టి కార్యక్రమం లో కవ్వంపల్లి రవీందర్, ఉపేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వినోద్, గాండ్ల నరేష్, కొలగాని సతీష్, నెరమట్ల మధు, అరవింద్, సుధాకర్, సంజీవ్, సత్యం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు.
రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా కార్మిక హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తుందని అన్నారు. ఒకపక్క దేశం కోసం ధర్మం కోసం సూక్తులు చెబుతూ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అమ్మి వేస్తుందని అన్నారు.బేటి బచావో బేటి పడావో అంటూనే, దేశంలో మహిళలపై ఆగాయిత్యాలు పెరగడానికి బిజెపి విధానాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నరేంద్ర మోడీ కళ్ళు తెరవలేదని అన్నారు. భారత దేశానికి బంగారు పథకాలు అందించిన మహిళా రెజ్లర్ల పై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగికంగా వేధించిన క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని అన్నారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే మతోన్మాద శక్తులను ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీలు ప్రజలంతా ఐక్యమై ఎదుర్కో కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంపల్లి శ్రీనివాస్, సదానందం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు



కమిషనర్ ఎండి ఆయాజ్ పట్టణ సిఐ వరగంటి రవి కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి మొలుగూరి సదయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు.వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగం రచించి ిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని వారు కొనియాడారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా శత చండీ యాగం ప్రారంభం



**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్ ):** చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వలన నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు . ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందని దానికి కావలసినటువంటిది ధ్యానం పూజా కైంకరియాలని వారు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత యొక్క పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని మరియు సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్కై ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మెండి మార్షల్

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ కు నివాళి అర్పినించిన 44 డివిజన్ కార్పొరేటర్ మార్షల్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను, మహానుభావాన్ని స్మరించుకున్నా మార్షల్ ఈ సందర్భంగా మాటాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం పాటుపడ్డ మహానాయకుడు, నిమ్న జాతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మనకు స్ఫూర్తినిస్తుంది. ఆయన గౌరవానికి, ఆయన సేవలకు మనం కృతజ్ఞతలు చెబుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సాంఘీక న్యాయం వంటి విలువలను మనం గౌరవిస్తూ నడుచుకోవాలని . అంబెద్కర్ దార్శనికతను కొనసాగిస్తూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి మనమందరం అంకితభావంతో పని చేద్దాం.ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.



## జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ



**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 2023ఏప్రిల్1నుండి 2024 మార్చి 31 వరకు వివిధ గ్రామాలలో చేసిన పనితీరు పై 15 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం 2024 డిసెంబర్ 10 రోజున జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించ బడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్ తెలిపారు.. సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు జిల్లా గ్రామీణ అధికారులు, పాల్గొన్నారు.

# బి12 లోపం ..

## ముఖ్య కారణాలు ఇవే..




మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది విటమిన్ బి12 లోపం బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. 2023లో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం యుక్త వయస్సులో ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్నట్లు తేలింది. విటమిన్ బి12 లోపిస్తే మన శరీరం మనకు పలు లక్షణాలు తెలియజేస్తుంది. తీవ్రమైన అలసట, నాడుల సమస్యలు, మెడ, భుజాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే విటమిన్ బి12 లోపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వీటిని వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే మనం ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.


### శాకాహారుల్లో..

విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని ఇటీవలే కొందరు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. సుమారుగా 50 శాతం మంది శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చే చాన్స్ ఉంటుందని వారు అంటున్నారు. ఎందుకంటే విటమిన్ బి12 ముఖ్యంగా మనకు మటన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తుల ద్వారా లభిస్తుంది. అయితే ఈ ఆహారాలను కొందరు శాకాహారులు తీసుకోరు. ఫలితంగా విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. కనుక మాంసాహారుల కంటే శాకాహారుల్లోనే ఈ విటమిన్ లోపం ఏర్పడే అవకాశం ఎక్కువని సైంటిస్టులు చెబుతున్నారు.

### గ్యాస్ ట్రబుల్ ఉంటే..

ఇక గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారిలోనూ విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే మనం తినే ఆహారంలో ఉండే విటమిన్ బి12ను శరీరం సరిగ్గా శోషించుకోదు. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లోపించేందుకు గ్యాస్ ట్రబుల్ కూడా ఒక కారణమని చెప్పవచ్చు. గ్యాస్ ట్రబుల్ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నవారు కచ్చితంగా విటమిన్ బి12 లోపం ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తినాలి.

### వయస్సు మీద పడడం..



వయస్సు మీద పడడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వయస్సు మీద పడడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల విటమిన్ల లోపం ఏర్పడుతుంది. కనుక వయస్సు పైబడుతున్నవారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని రకల మందులను వాడే వారిలోనూ విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, గ్యాస్ ట్రబుల్ సమస్యలకు గాను మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుందని చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల కారణంగా కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. విటమిన్ బి12 లోపిస్తే తీవ్రమైన నీరసం ఉంటుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. చేతులు, కాళ్లలో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది లేదా ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు అనిపిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. ఏ పని మీద దృష్టి సారించలేరు. కామెర్లు, నాలుక వాపు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

### విటమిన్ బి12 ఉండే ఆహారాలు..

కనుక విటమిన్ బి12 లోపం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. వారు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వాటిని వాడుకోవాలి. అలాగే ఆహారంలో భాగంగా చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి వాటిని తీసుకుంటే విటమిన్ బి12 పొందవచ్చు. శాకాహారులు పాలు, చీజ్, పెరుగు వంటి వాటిని తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే తృణ ధాన్యాలు, పుట్టగొడుగుల్లోనూ విటమిన్ బి12 లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఈ లోపం నుంచి బయట పడవచ్చు.

# చలికాలంలో మీ జుట్టు ...



### ఉసిరికాయ నూనె..

మార్కెట్‌లో మనకు ఉసిరికాయ నూనె లభిస్తుంది. దీన్ని జుట్టుకు వాడవచ్చు. జుట్టుకు బాగా మర్దనా చేసి గంట సేపు అయ్యాక షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 2 సార్లు చేస్తే ఫలితం ఉంటుంది. అయితే ఈ నూనెను జుట్టుకు రాత్రిపూట పట్టించి మరుసటి రోజు ఉదయం తలస్నానం చేస్తే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. దీంతో జుట్టు కుదుళ్ల నుంచి దృఢంగా మారుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరుగుతుంది.

ఉసిరికాయ పొడిలో కాస్త పెరుగు కలిపి ఈ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించాలి. జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా మర్దనా చేయాల్సి ఉంటుంది. అనంతరం 30 నిమిషాల పాటు ఆగి తలస్నానం చేయాలి. ఈ చిట్కాను వారంలో ఒకసారి పాటించాలి. దీంతో జుట్టుకు తేమ లభించి మృదువుగా మారుతుంది. చుండ్రు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. శిరోజాలు ఒత్తుగా, పొడవుగా పెరుగుతాయి.

# రోజుకు ఒక జామకాయ.!




జామకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. అయితే జామకాయలు ఇప్పుడు మనకు ఏడాది పొడవునా లభిస్తున్నాయి. కానీ సీజనల్‌గా లభించే లోకల్ జామ కాయలను తింటేనే మనకు ఎక్కువ ఫలితం ఉంటుంది. జామకాయలు లేదా పండ్లలో క్యాలరీలు తక్కువగా, పోషకాలు అధికంగా ఉంటాయి. జామకాయల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలి. ముఖ్యంగా ఈ సీజన్‌లో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. జామకాయలను కచ్చితంగా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు.

### విటమిన్ సి..




జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ జామకాయను తింటే మనకు సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కామన్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణను అందిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుక జామకాయను రోజుకు ఒకటి కచ్చితంగా తినాలి.

### జీర్ణక్రియకు..



జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది విరేచనం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను సేవించడం వల్ల విరేచనాల నుంచి బయట పడవచ్చు. జామకాయల్లో మెగ్నీషియం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అలాగే మానసిక ప్రశాంతత లభిస్తుంది.

### డయాబెటిస్..

డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు చేసే మేలు అంతా ఇంతా కదు. ఈ కాయలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. పైగా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు జామకాయలను తమ ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. జామకాయల్లో కాపర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల మన శరీరం హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తుంది. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ ఉన్నవారు జామకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. థైరాయిడ్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో వచ్చే సమస్యలు కూడా తగ్గుతాయి.







జామకాయల్లో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. దీన్నే పైరిడాక్సిన్ అంటారు. అలాగే విటమిన్ బి3 కూడా ఉంటుంది. దీన్నే నియాసిన్ అని కూడా అంటారు. ఈ రెండు రకాల విటమిన్లు మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మైండ్ షార్ప్‌గా పనిచేస్తుంది. ఇలా జామకాయలను తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. కనుక దీన్ని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.




NINADAM
MARKET


# ఇన్వెస్టర్లకు నచ్చని ఆర్బీఐ డిసిషన్..

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లకు ఆర్బీఐ నిర్ణయం నచ్చలేదు. ఫలితంగా శుక్రవారం ఐదు సెషన్ల లాభాలకు బ్రేక్ పడింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో కీలక వడ్డీరేటు 6.5 శాతం యధాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నది. కానీ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 7.2 నుంచి 6.5 శాతానికి కుదించేసింది. నెమ్మదించిన ఆర్థిక వృద్ధి రేటును పరుగులెత్తించేందుకు బ్యాంకులకు అవసరమైన నిధుల లభ్యత కోసం క్యాష్ రిజర్వ్ రేషియో (సీఆర్ఆర్)లో కోత విధించింది.

బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 56.74 పాయింట్లు (0.07 శాతం) నష్టపోయి 81,709.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 81.925.91 పాయింట్ల నుంచి 81,506.19 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ-50 30.60 పాయింట్ల పతనంతో 24,677.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 24,751.05 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి, 24,620.50 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది.


ఎన్ఎస్ఈ-50లో 32 స్టాక్స్ నష్టాలతోనే ముగిశాయి. అదానీ పోర్ట్స్, సిప్లా, భారతీ ఎయిర్ టెల్, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఇండస్ఇండ్ బ్యాంక్ స్టాక్స్ 1.51 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, బీపీసీఎల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సహా 18 స్టాక్స్ 3.21 శాతం వరకూ లాభ పడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్-100 0.45 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 0.82 శాతం లాభాలతో ముగిశాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంకు, కన్జూమర్ డ్యూరబుల్స్, ఓఎంసీ, హెల్త్ కేర్, ఫైనాన్సియల్స్ లాభాలతో ముగిస్తే, మిగతా ఇండెక్సులు పతనం అయ్యాయి. జనవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెంచుతున్నట్లు మారుతి సుజుకి,



హ్యుండాయ్ మోటార్ ఇండియా ప్రకటించడంతో ఆటో స్టాక్స్ పుంజుకున్నాయి.

బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, ఎల్ అండ్ టీ, ఐటీసీ ప్రధానంగా లాభ పడ్డాయి. అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్ టెల్, ఏషియన్ పెయింట్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్ పతనం అయ్యాయి. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ రూ.84.69 లకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ 71.62 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2660 డాలర్లు పలికాయి


# వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పూ లేదు



వడ్డీ రేట్ల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈసారి కూడా కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచుతున్నట్లు స్పష్టం చేసింది. వరుసగా 11వ సారి కూడా రెపో రేటు ను 6.5 శాతంగానే ఫిక్స్ చేసింది. ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇవాళ వెల్లడించారు. రెపో రేటును 6.5 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. కాగా, 2023 ఫిబ్రవరి నుంచి రెపో రేటును ఇలాగే కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. రెపో రేటులో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వ సారి.

### జనవరి నుంచి మారుతి

## సుజుకి కార్ల ధరలు పెంపు..




ఆడి ఇండియా, హ్యుండాయ్ మోటార్ ఇండియా బాటలోనే మారుతి సుజుకి ప్రయాణిస్తున్నది. జనవరి ఒకటో తేదీ నుంచి కార్ల ధరలు నాలుగు శాతం పెంచుతున్నట్లు శుక్రవారం ప్రకటించింది. మోడల్స్ వారీగా ధరల్లో మార్పులు ఉంటాయని వివరించింది. కార్ల తయారీ ఖర్చులు పెరిగిపోవ డంతో కొంత భారం కస్టమర్లపై మోపక తప్పడం లేదని మారుతి సుజుకి తెలిపింది.జనవరి నుంచి కార్ల ధరలు పెరుగుతాయని ఈ నెల ప్రారంభం లోనే ఆడి ఇండియా ప్రకటించింది. అన్ని రకాల మోడల్ కార్లపై మూడు శాతం ధరలు పెంచుతున్నట్లు తెలిపింది. ఆడీ ఏ4, ఆడి క్యూ7, ఆడి ఈ-ట్రాన్ జీటీ, ఆడీ ఆర్ఎస్ క్యూ8 మోడల్ కార్లు అత్యంత పాపులర్. అన్ని మోడల్ కార్లపై గరిష్టంగా రూ.25 వేల వరకూ అన్ని కార్ల ధరలు పెంచుతామని గురువారం హ్యుండాయ్ మోటార్స్ ప్రకటించింది.

## చైనాను బీట్ చేసిన భారత్..

### బిలియన్ డాలర్ల ఒప్పందాలతో రికార్డ్

దేశంలో గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్‌ను పెంచే ప్రయత్నాలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో భారత్ పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలోనే క్లీన్ టెక్నాలజీ ఫండింగ్ విషయంలో భారతదేశం చైనాను అధిగమించింది. మూడో త్రైమాసికంలో ఇప్పటివరకు దాదాపు 2.4 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ పూర్తయ్యాయి. ఇది చైనాలో ఉన్న వాటి కంటే నాలుగు రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఇది అమెరికా కంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న రెండో అత్యధిక మొత్తమని బ్లూమ్‌బెర్గ్‌ఎన్ఇఎఫ్ షో డేటా తెలిపింది

# విశాల్ మెగా మార్ట్

## రూ. 8,000 కోట్ల ఐపీఓ.. ఒక్కో షేర్ ఏంతంటే..

దేశంలో ప్రముఖ రిటైల్ బ్రాండ్‌లలో ఒకటైన విశాల్ మెగా మార్ట్ న రూ. 8,000 కోట్ల IPO కోసం సిద్ధమైంది. ఇది డిసెంబర్ 11, 2024 నుంచి మొదలుకానుంది. ఈ IPO డిసెంబర్ 13 వరకు పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ డిసెంబరు 10న ఒకరోజు పాటు తెరవబడుతుంది. విశాల్ మెగా మార్ట్ IPO అనేది ఆఫర్ ఫర్ సేల్ అంటే కంపెనీకి చెందిన కొత్త షేర్లు ఇందులో జారీ చేయబడవు.ఈ IPOద్వారా సమయత్ సర్వీసెస్ %బూా% తన వాటాలో కొంత భాగాన్ని విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగా మార్ట్‌లో సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీకి 96.55 శాతం వాటా ఉంది. ఈ మొత్తం ప్రక్రియ OFS. ఈ IPO నుంచి కంపెనీకి ఎటువంటి డబ్బు అందదు. విక్రయించే షేర్‌హోల్డర్లు దీని వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ ఐపీఓ కోసం ఒక్కో షేరుకు రూ. 74-78 ధరను నిర్ణయించారు.

ప్రీ-ఐపీఓ ప్రక్రియ

విశాల్ మెగా మార్ట్ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ని అక్టోబర్‌లో దాఖలు చేసింది. దీనిని SEBI (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ఆమోదించింది. అంతకుముందు జూలైలో కంపెనీ కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ ప్రక్రియ ద్వారా ప్రతిపాదన పత్రాలను కూడా సమర్పించింది. ఈ గోప్య ప్రక్రియలో SEBI కంపెనీ పత్రాలను సమీక్షిస్తుంది. ఆ తర్వాత అది మెరుగుదలలను కోరుతుంది. ఆ తర్వాత పత్రం బహిరంగంగా విడుదల చేయబడుతుంది.



## నెహ్రూ యువ కేంద్రం ఆటల్లో పత్తిపాకకు ప్రథమ బహుమతి

**ధర్మారం డిసెంబర్ 6 (నినాదం న్యూస్):**
ఈ రోజు ధర్మారం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, బీసీ సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు ఉదయ్ టి జి ఆర్ ఎస్, అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు , ట్రైటా అధ్యక్షుడు సంజు ,అతిథులుగా పాల్గొని క్రీడ పోటీలు ప్రారంభించారు.పోటీలో భాగంగా ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి క్రీడలో భాగంగా కబడ్డీ ప్రథమ బహుమతి పత్తిపాక యూత్ టీం మరియు ద్వితీయ బహుమతి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ టీం దక్కించుకున్నాయి. వాలీబాల్ ప్రథమ బహుమతి కమ్మర్ క పేట ద్వితీయ బహుమతి , పరుగు పందెంలో రంజిత్, రాకేష్, సాయి, షటిల్ గేమ్ లో మొదటి బహుమతి అస్లం ద్వితీయ బహుమతి వికాస్ విజేతలుగా నిలిచారు వారికి అతిథులచే బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ ఉపాధ్యక్షుడు రిషి ఇర్ఫాన్ జూడో సీనియర్ ప్లేయర్ మహేష్ పీటీలుగా శ్రీధర్ మరియు లక్ష్మణ్ వ్యవహరించారు.



## ఆటో, క్యాబ్‌ల బంద్‌ను జయప్రదం చేయండి

### -ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్

**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 06, నినాదం న్యూస్:**
డిసెంబర్ 7 వ తేదీన జరిగే ఆటో అండ్ క్యాబ్ కార్మికుల బంద్‌ని విజయవంతం చేయాలని 8వ కాలనీ పట్టణంలో ఆటో స్టాండ్ వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా బి.అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది ఆటో, క్యాబ్ లు నడుపుకుంటూ జీవనం పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆటో క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందన్నారు.మోటార్ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, ఆక్సిడెంట్ భీమాను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్.వాహన చట్టాన్ని రద్దుచేయాలని రాష్ట్రంలో ఆటో లకు, క్యాబ్ లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 7వ తేదీన జరిగే బంద్ లో ఆటో,క్యాబ్, ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రవి కుమార్, మరియు ఆటో క్యాబ్ డ్రైవర్లు,టాటా మ్యాజిక్, ట్రాలీ కార్మికులు రవీందర్, డి.లక్ష్మణ్, కె.గోపి, షఫీ, శ్రీనివాస్,నాగేందర్,కనకరాజు,నాగరాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ

### -దొంగతనానికి పాల్పడ్డ గుర్తుతెలియని వ్యక్తులు

**సుల్తానాబాద్,డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గురువారం అ ర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగత నానికి పా ల్పడ్డారు. గ్రామస్తు లు తెలిపిన వివరాల ప్రకా రం... గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి,6 తులాల వెండి ఆ భరణాలు,పుస్తె మట్టెలు దొంగలించి, హుండీ పల గొట్టడానికి ప్రయత్నం చేశారు. సంఘటన స్థలానికి సుల్తానాబాద్ పోలీసులు చేరుకుని విచారణ చేప డుతున్నారు.

## గర్రెపల్లిలో ఘనంగా అంబేద్కర్ 68 వ వర్ధంతి

### -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు

**సుల్తానాబాద్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**
గర్రెపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించామని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు స్పష్టం చేశారు. సు ల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 68వ వర్ధంతిని పురస్కరించు కొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించి, రాజకీయరంగంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి అని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గర్రెపల్లి ఇం చార్జ్ దివ్యదర్శనరావు మాజీ ఎంపిటి సి పులి వెంకటేశం గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జానీ తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## పనులు త్వరగా పూర్తి చేయాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 06(నినాదం న్యూస్) :**
పనులు త్వరగా పూర్తి చేయాలని ట్రాన్స్కో ఎస్‌ఈ పి.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో నిర్మిస్తున్న 132 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని కాగజ్నగర్ డిఇ (ఆపరేషన్) నాగరాజుతో కలిసి ఆయన సందర్శించారు. విద్యుత్తు ఉప కేంద్రంలో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయాలని సిబ్బందికి ఎస్ఈ సూచించారు. వారి వెంట ట్రాన్స్కో ఏడీఈ రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.



## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం

### -బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందకుంట గరుడ చౌరస్తాలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన సంస్కరణలతో నూతన భారతాన్ని ఆవిష్కరించేందుకు, ప్రజాస్వామిక నైతికతతో రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప సంస్కరణవాది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు ఆ మహనీయుని బోధనలతో ప్రజాస్వామిక భారతదేశాన్ని నిలిపేందుకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలని, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి శీలం శ్రీనివాస్ కొత్త శ్రీనివాస్ ఆరెల్లి శ్రీనివాస్ గుత్తికొండ రాంబాబు కందాల రాజేందర్ చదువు సాయి రెడ్డి గురుకుంట్ల సంజీవ్ స్వామిదాసు రవి తదితరులు పాల్గొన్నారు.



# నూతన పథకానికి శ్రీకారం చుట్టిన మాజీ సర్పంచ్ దంపతులు

- ఉపాధి హామీ కూలీలకు బాసటగా మాజీ మహిళా సర్పంచ్
- కూలీలకు రూ.2016 నగదు 25 కేజీల సన్నబియ్యం వితరణ
- ఇందిరా నగర్ శాలపల్లి మాజీ సర్పంచ్ శారద ప్రవీణ్

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కోడిగూటి శారదా ప్రవీణ్ దంపతులు మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. గతంలో వీరు పదవిలో ఉండగా గ్రామానికి తమ సొంత నిధులతో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించడంతోపాటు విద్యార్థులకు స్కూల్ బస్సు కూడా అందించారు. అంతేకాకుండా గ్రామానికి సంబంధించిన ఎన్నో సామాజిక కార్యక్రమాలలో ఈ దంపతులు తమ భాగస్వామ్యాన్ని అందించారు. పద్మశాలిల కోరిక మేరకు శాల పల్లె గ్రామంలో నేతన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తమ పదవి కాలం ముగిసినప్పటికీ శుక్రవారం మరో కొత్త పథకానికి ఈ దంపతులు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు తమ సొంత నిధుల నుండి 2016 రూపాయల నగదు 25 కేజీల సన్నబియ్యాన్ని ఆ కూలీలకు వితరణ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శారద ప్రవీణ్ మాట్లాడుతూ, తమ గ్రామంలో ఉపాధి హామీ పని కింద 100 రోజులపాటు సక్రమంగా పని చేసిన 16 మందిని గుర్తించి వారికి 2016 రూపాయల నగదు 25 కేజీల సన్న బియ్యాన్ని అందించడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు నిరంతరం పని కల్పించాలని లేకపోతే పని దినాల తర్వాత వీరికి ఇలాంటి ప్రోత్సాహకాన్ని అందించి వారికి బాసటగా నిలవాలని వారు కోరారు. భవిష్యత్తులో కూడా ఈ పథకాన్ని కొనసాగిస్తామని ఎవరైతే వందరోజుల పని కచ్చితంగా పూర్తి చేస్తారో వారికి అందజేస్తామని వారు తెలిపారు.





**గ్రామస్తుల అభినందనలు..**
చల్లపల్లి ఇందిరానగర్ తాజా మాజీ సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్ దంపతులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఆ గ్రామస్తులు కొనియాడుతున్నారు. స్వార్థం లేకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి అండగా నిలిచే ఈ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు దీవించడం కనిపించింది. ప్రజాసేవ చేయడంలో వీరికి మించిన నాయకులు ఎవరూ లేరని గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నేటి రాజకీయ నాయకులు ఈ దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. అనవసరమైన ఆర్భాటాలు చేసే రాజకీయ నాయకులు ఇలాంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకొని కొంతమంది కైనా సహాయ సహకారాలు అందించాలని వారు అంటున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పోరాటం చేయాలి

**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**
ఎస్సీ,ఎస్టీ,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయడమే కాదు అంబేద్కర్ ఆలోచనలు,ఆశయ సాధన కోసం కూడా పోరాటం చేయాలని,తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు. తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాదాన్ని తగలబెట్టారని అందుకు ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని రచించారని అటువంటి రాజ్యాంగానికి, ఈరోజు భారతదేశంలో ప్రమాదం ఏర్పడిందని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యతిరేకించిన మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు. దానివల్ల భారతదేశంలోని దళితులు గిరిజనులు ఆదివాసుల హక్కులు హరించకపోయే ప్రమాదం ఉందని అన్నారు.దేశంలోని దళితులు గిరిజనుల ఐక్యత కోసం దళిత గిరిజన జర్నలిస్టులు కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు.అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కూడా పోరాటం చేయాలని అందుకోసం దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నూరి అంజి పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు యువత, ప్రజలు కొనసా గించాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రా జమల్లు పిలుపునిచ్చారు. శుక్రవారం బాబా సా హెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్క రించుకొని, అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.భారతరాజ్యాం గాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చే శారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నా యి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మ ణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లా డుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకో వాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్న త స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నాన ని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవా లన్నారు. అం బేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారి కంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చే స్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటికైనా పద్ధతి మార్చుకో పుట్ట మధు

**మంథని టౌన్ డిసెంబర్ 06 (నినాదం న్యూస్ )** ఇప్పటికైనా పుట్ట మధు నీ పద్ధతి మార్చుకోకవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ ఆన్నాడు..శుక్రవారం మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ పుట్టమదు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ పత్రిక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు ఆయిలి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింగరావు, మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్ మాట్లాడుతూ పెద్దపల్లి లో బుధవారం జరిగినటువంటి యువ వికాస సభను ఉద్దేశించి పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు మంత్రుల బృందం వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వస్తున్న తరుణంలో ట్రాఫిక్ అంతరాయం జరగకుండా ట్రాఫిక్ మళ్లించడం పోలీసుల బాధ్యత అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లిజిల్లాకు భారీగా నిధులను కేటాయించారని అన్నారు. మీరు గతంలో కేసీఆర్ సభను మంథినిలోనిర్వహించినప్పుడు ట్రాఫిక్ మళ్లించలేదా అని ఐలి ప్రసాద్ ప్రశ్నించారు. సీఎం జిల్లాకు రానున్నతరుణంలోవిద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా స్కూళ్లకుసెలవుప్రకటించారన్నారు. గతంలో మీరు అధికారంలో లో ఉన్నప్పుడు జీవో ఇచ్చి మరి స్కూలు బంద్ చేపించిన ఘనత మీది కాదా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తుందని ఆ సేవలుప్రజలుగమనిస్తున్నారని ప్రజలు వారిని మెచ్చుకుంటుంటే మీరు మా పార్టీ పై బురద జల్లడం తగదని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు పైన ,శ్రీను బాబు పైన ఇక పై ఏవైనా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్,యూత్ కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాలనాయకులు పాల్గొన్నారు.



# సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు మీరు సిద్ధమా

- ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 06(నినాదం న్యూస్) :**
సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని, మీరు సిద్ధమేనా అని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. శుక్రవారం సర్సిల్క్ కాలనిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అవాకులు చివాకులు పేలడం మాని ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారిస్తే బాగుంటుందని హితవు పలికారు.మంత్రి సీతక్క రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సరైనదేనన్నారు. ఒక అమ్మాయి వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ తో నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కానీ, చనిపోయిన తర్వాత కానీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించక పోవడం దారుణమన్నారు. రాజీనామా చేయాల్సిన బాధ్యత ఇన్చార్జి మంత్రిపైన ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీ దండే విఠల్ తనని నియోజకవర్గంలో తిరగనీయమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఈ ప్రాంత ప్రజల చేత ఎన్నుకోబడిన తనను ఈ నియోజకవర్గంలో తిరగనీయమంటే చూస్తూ ఊరుకోడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తేదీ, సమయం నిర్ణయిస్తే ఎక్కడికైనా రావడానికి సిద్ధమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర నిధుల ద్వారానే జరుగుతుందని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, దుగుంట రాజన్న, దుర్గం కారు పాల్గొన్నారు



## అంబేద్కర్ దేశానికే ఆదర్శం



**పెద్దపల్లి,రూరల్ 06(నినాదం న్యూస్):**
అంబేద్కర్ దేశానికే ఆదర్శమని వార్డు కౌన్సిలర్ బెక్కం అంజమ్మ ప్రశాంత్ అన్నారు.శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెక్కం ప్రశాంత్ మట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనలో మనమంత ముందుకూ సాగాలని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అను నిత్యం పరితపించిన మహా నేత అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల వినయ్, అంబేద్కర్ సంఘ నాయకులు 19 వార్డ్ యువకులు, వడ్డేపల్లి బాలయ్య, ఇదునూరి కృపాకర్, సంపతి ప్రసాద్, బొంకూరి శ్రీధర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



**ధర్మారం, డిసెంబర్ 06 (నినాదం న్యూస్) :** మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ దేవసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ,నివాసం భావా ప్రకటన, సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు, సమ సమాజ నిర్మాణంలో బాబా సాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ శ్రీలత,చైర్మన్ సాదరాజి లా సుమన్, మాజీ చైర్మన్ సుంచు మల్లేశం, సీనియర్ దళిత నాయకులు గంధం నారాయణ, బొల్లి నందయ్య, పేరెంటి మాచర్ల కొమురయ్య, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు సుబ్రహ్మణ్య స్వామి షష్టి

**మంథని టౌన్ డిసెంబర్ 06 (నినాదం న్యూస్):** మార్గశిర శుద్ధ షష్టి శనివారం రోజున శ్రీ సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమం సందర్భంగా స్వామివారి ఆలయంలో భక్తులు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కొలువుతీరిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని శ్రీ సుబ్రమణ్య స్వామిని దర్శించుకుంటే కుజ దోషము, కాలసర్ప దోషము లతోపాటు అన్ని కష్టములు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారి నాగేశ్వర శర్మ పూజా కార్యక్రమాల వివరాలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు




**సుల్తానాబాద్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):**
మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్య మని మున్సిపల్ పనిచేస్తుందని చైర్ పర్సన్ గా జుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శు క్రవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కా ర్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యపరీక్ష లు చేశారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వివిధ వ్యర్థ పదార్థాలను తొలగించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటారని తద్వారా కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపా డవలసిన బాధ్యత మున్సిపల్ వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగానే మున్సిపల్ కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మం దులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో వైద్యు లు సింధుజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎం లు శారద, రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మున్సి పల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసొచ్చిన కాలానికి నడిసొచ్చిన నాయకుడే

# సిఎం రేవంత్ రెడ్డి

- పాలమూరు జిల్లా దశ మారబోతుంది: మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాణ్యమైనవిద్య, వైద్యం తో సమూల మార్పులు : మంత్రి దామోదర
- వెనకబడిన కొడంగల్ ప్రాంత అభివృద్ధికి మంత్రులందరం సహకరిస్తాం : మంత్రి శ్రీధర్ బాబు
- విద్యార్థులకు అల్పాహార కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు
- జిల్లాలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- హరేకృష్ణ ఫౌండేషన్ సహకారాన్ని కొనియాడిన మంత్రులు



**కొడంగల్, నినాదం:** మనిషి అంకిత భావం, మంచి లక్ష్యంతో పని చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావులు కొడంగల్ నియోజక వర్గంలో 76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వికారాబాద్ జిల్లాలో 24.11 కోట్ల వ్యయంతో చేపట్టే పలు పనులకు శంకుస్థాపన గావించారు. ఇందులో బొంరాస్ పేట్ మండ లంలో 267.50 లక్షలు, దౌల్తాబాద్ మండలం 413.10 లక్షలు, దుద్యాల్ మండలం 13.54 కోట్లు, కొడంగల్ మండలం 376 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థా పనలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన హరేకృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ అల్పాహార వంటశాల ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు సత్య గౌరచంద్ర దాస అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. విద్య, వైద్యం ద్వారా సామాన్య ప్రజానీకానికి సేవ చేయడం అదృష్ట కరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్య వైద్యం పట్ల స్పష్ట మైన అవగాహన ఉందని, ఆదిశగానే ముఖ్యమంత్రి చొరవ సహకారంతో ఉన్నత ప్రమాణాలతో , అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అభిప్రాయ పడుతూ.. మీకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన హరేకృష్ణ మూవ్ మెంట్ చారిటేబుల్ ఫౌండేషన్ సేవలను మంత్రి అభినందించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాలైనా కొడంగల్, బొమ్మ రాస్ పేట్, దుద్యాల్ , దౌల్తాబాద్, నారాయణ పేట జిల్లాలోని గుండుమల్, కోస్గి, కొత్తపల్లి, మద్దూరులాలోని 312 ప్రభుత్వ పాఠశాలలోని 28 వేల మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం మంచి పరిణామానికి నిదర్శనమని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొస్తూ , విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎన్నో ప్రాంతాల్లో బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కొడంగల్ దశ మారబోతుందనీ, అభివృద్ధి కి మంత్రులందరం సహకరిస్తామనీ, ఇన్ని రోజులు వెనకబడినప్పటికీ నేడు అభివృద్ధి చెందబోతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ అదృష్టవంతులు అని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుకబడి ఉన్న పాలమూరు జిల్లాను అభివృద్ధిపరిచేందుకు ఎంతో ప్రణాళికతో ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య పనులతో పాటు రైతాంగ సోదరులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో మంచి ప్రణాళి కలతో రాష్ట్ర అభివృద్ధికి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని ఆయన వెల్లడించారు. పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతమైన పాలమూరుకు మహర్దశ ప్రారంభమైం దన్నారు. వెనకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధి చేయడానికి కలిసొచ్చిన కాలం నడిసొచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణా ళికతో సాగు నీటి ప్రాజెక్టులతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన పేర్కొన్నారు. హరే కృష్ణ మూమెంట్ సేవలు రాష్ట్ర నలుమూలల రావాలని తన కోరికను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఉషారాణి, నారాయణ పేట్, వికారాబాద్ జిల్లాల గ్రంథాలయాల ఛైర్మెన్‌లు వార్ల విజ య్ కుమార్, రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎ.తిరుపతి రెడ్డి, కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబయ్య గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫయ్యాం, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వయట్రీస్ హెడ్ మిచెల్ డొమినికా, డిఈఓ, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




### రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించిన

# మహనీయుడు అంబేద్కర్

- మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం న్యూస్):**నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారా యణ ముఖ్య అతిథిగా విచ్చేసి, సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్ గారు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ గారు దళితులకే కాక ప్రజాస్వామ్య ఫలితాలు అనుభవించని వారందరికోసం పోరాటం చేసి రాజ్యాంగంలో వారందరికీ శాశ్వత హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు, పేదరికంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి అన్ని వర్గా ప్రజల్లో ఉన్న పేదరికాన్ని, రుగ్మతలను తొలగించడానికి కృషి చేసిన మహనీయుడైన బాబా సాహెబ్ అంబేద్కర్‌ని స్మరించుకుంటూ నేడు వారి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు, గౌడ్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కల్వల రామ్ చందర్, సిరాజు హుస్సేన్, ఆహమ్మద్ అలీ, కుర్రపోశయ్య, హర్ష మల్లేశం, కామ్ రెడ్డి రాంరెడ్డి, దీకొండ శేఖర్, వంగల విద్యాసాగర్, దన్ను సింగ్, రోల్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, బత్తిని చంద్రయ్య గౌడ్, బండి శరణ్య గౌడ్, రామిడి రాజిరెడ్డి జీడి రమేష్ ,గాలి అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి ,మమత, హసీనా, శిల్పా, మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత రెడ్డి, దండి రవీందర్, అమీర్, పర్వత మల్లేశం, దుబ్బ నీరజ, శ్రీకాంత్, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు సహకరించాలి

### కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి - ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశము



**సుల్తానాబాద్, డిసెంబర్ 06 (నినాదం న్యూస్):** విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదం డ్రులు సహకరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్ష తన తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షల వరకు రప్పించి, ఉత్తమ ఫలితాలు సాధించడ ములో తల్లిదండ్రులు సహకరిం చాలని కోరారు.ఈసందర్భంగాతల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క ప్రగతి, హాజరు, ప్రవర్తన, కళాశాల అభి వృద్ధి వివిధ అంశాల మీద చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి శీలం శంకర్ ఎంపీటీసీ, సీనియర్ అధ్యాపకులు శ్రీధర్, తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓటీటీలోకి 'కంగువా'



సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్ట ర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసు కుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబం ధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!

# అమ్మకు శ్రీలీల అమ్ములా!



తెలుగు హీరోయిన్ శ్రీలీల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టార్ లీగ్ లో చేరిన నెటి జనరేషన్ తొలి తెలుగు హీరోయిన్. అమ్మడు చాలా వేగంగా స్టార్ హీరోల చిత్రాలకు ప్రమోట్ అయింది. సాధారణంగా తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వరు? అనే విమర్శ చాలా కాలంగా ఉంది. దాన్ని శ్రీలీల కాస్త బ్రేక్ చేసినట్లే కనిపిస్తుంది. ప్రస్తుతం అమ్మడి కెరీర్ కి తిరుగు లేదు. శ్రీలీల చలాకీ తనం....ట్యాలెంట్ తో ఇండస్ట్రీలో నెట్టుకొచ్చేస్తుంది. పుష్ప-2లో ఐటం పాటతో పాన్ ఇండియాలోనూ సంచలనం అయింది. ఈ పాట అమ్మడిని పాన్ ఇండియాలోనే ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. మొదటి భాగంలో సమంత ఊపేస్తే రెండవ భాగంలో శ్రీలీల ఊపేసింది. ఇకపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ఆ రకమైన ప్రయత్నాల్లో ఉంది. ఓ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారింది. అయినా శ్రీలీల చలాకీతనంతో మరెన్నో అవకాశాలకు ఛాన్స్ ఉంది. ఇక అమ్మడు ఇంట్లో కూడా ఎంతో చలాకీగా ఉంటుంది. అమ్మను ఆట పట్టించడంలో ముందుంటుంది. అమ్మకు శ్రీలీల అంటే మహా గారం లా ఉంది. శ్రీలీలను వాళ్లమ్మ ముద్దుగా అమ్ములు అని పిలుస్తుంది. సాధారణంగా ఇలాంటి పిలుపులు పల్లెటూళ్లలో వినిపిస్తుంటాయి. కానీ సిటీ కల్చర్ లో పెరిగిన అమ్మాయిని ఇలా పిలడంతో? వాళ్లెంత డౌన్ టౌ ఎర్త్ అన్నది అద్దం పడుతుంది. తల్లీ-కూతురు డాక్టర్లు. బెంగుళూరులో సొంత ఆసుపత్రులున్నాయి. శ్రీలీల నటి కాకపోయి ఉంటే అమ్మలా డాక్టర్ అయ్యేది. ఇప్పటికే ఆ కోర్సు కూడా పూర్తి చేసింది. కానీ తల్లి కుమార్తెను హీరోయిన్ చేయాలని చిన్ననాటి ప్లాన్ చేసి నటనవైపు అడుగులు పడలా చూసారు. అందుకే శ్రీలీల అంత గొప్ప డాన్సర్ అయింది. నటిగానూ ఆమెకు తిరుగు లేదు.

## పుష్ప.2 నడుస్తున్న సమయంలో పరుగులు తీసిన ప్రేక్షకులు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో నడుస్తుంది. ఇక నార్త్ సౌత్ అని తేడ లేకుండా అన్ని థియేటర్లలో హౌజ్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ముంబై బాంద్రాలోని గెలాక్సీ థియేటర్ లో పెప్పర్ స్ప్రే కలకలం రేపింది. సినిమా సెకండ్ ఆఫ్‌కి ముందు.. గుర్తు తెలియని వ్యక్తి థియేటర్లో పెప్పర్ స్ప్రే చేశాడు. దీంతో అక్కడ ఉన్న ప్రేక్షకులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతూ.. కొంతమంది దగ్గుతూ థియేటర్ బయటికి పరుగులు తీశారు.

సినిమా నినాదం

## పుష్ప.2 మ్యూజిక్‌లో 90 శాతం క్రెడిట్ నాదే : శ్యామ్‌సీఎస్



పుష్ప 2 ది రూల్ కంపోజిషన్ వచ్చేసరికి మేకర్స్‌కు, డీఎస్పీకి మనస్పర్థలు వచ్చాయని ఇప్పటికే నెట్టింట వార్తలు కూడా రౌండప్ చేస్తున్నాయి. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదని పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ కూడా చేశాడు దేవీ శ్రీ ప్రసాద్. తాజాగా పుష్ప 2కు పనిచేసిన మరో మ్యూజిక్ డైరెక్టర్ శ్యామ్ సీఎస్ కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. పనిని మొదలు పెట్టేముందు నేను స్క్రిప్ట్‌ను చదవలేదు. ఎందుకంటే ఎడిటింగ్ అయిన తర్వాత టీంలో జాయిన్ అయ్యా. అయితే నేను సినిమా మొత్తానికి సంగీతం అందించా. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతంలో మేకర్స్ కొంత భాగాన్ని ఉంచినప్పటికీ.. క్లైమాక్స్ ఫైట్‌తోపాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో 90 శాతం క్రెడిట్ నాదే. పుష్ప 2 భారీ ప్రాజెక్ట్. ప్రేక్షకుల దృష్టికోణంలోనే సినిమాను తెరకెక్కించా. నేను పుష్ప 2 కోసం పైపు పరికరాలను ఉపయోగించాను. ఏఐని ఉపయోగించి వాయిస్‌ని సృష్టించి.. దాని ఇన్‌స్ట్రుమెంటల్‌గా మార్చాను. ఇది ఫ్రెష్ సౌండ్ ఫీల్ ఇస్తుంది. ప్రజలు ఈ సంగీతాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నామని చెప్పుకొచ్చాడు శామ్ సీఎస్. అయితే ఈ సినిమా దేవిశ్రీ ప్రసాద్‌దేనని చెప్పిన శ్యామ్.. నిర్మాణ పనులు త్వరగా ముగించాల్సి రావడంతో మేకర్స్ తనను టీంలోకి తీసుకొచ్చారని చెప్పాడు. పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని తనదైన స్టైల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చురకలంటించాడు డీఎస్పీ. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్. టైంకు పాట ఇవ్వలేదు.. టైంకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇవ్వలేదు. టైంకు ప్రోగ్రామ్ రాలేదని ఎక్కువ కంప్లైట్స్ చేస్తూ ఉన్నాయి. మీకు నా మీద ప్రేమ ఉంది. ఆ ప్రేమ ఉన్నప్పుడు కంప్లైంట్స్ కూడా ఉంటాయన్నాడు డీఎస్పీ.


# షారుఖ్‌ఖాన్ రికార్డు బద్దలుకొట్టిన అల్లుఅర్జున్





అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్ఆర్ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## అజిత్ స్పీడ్‌కు బ్రేక్ వేసిన హాలీవుడ్



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరక్కుతున్న సినిమా 'విదాముయార్చి'. 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఆరవ్, అర్జున్, రెజీనా, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజైన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన కూడా వచ్చింది. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడమే బాకీ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ హాలీవుడ్ నిర్మాణ సంస్థ మేకర్స్ కి ఝలక్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే.. కోలీవుడ్ టాప్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ ఫిల్మ్ 'విదాముయార్చి' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా హాలీవుడ్ మూవీ 'బ్రేక్ డౌన్'కి కాపీ అంటూ ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లీగల్ పోరుకు సిద్ధమయ్యారు. దీంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఒరిజినల్ మేకర్స్ నుండి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా లైకా సంస్థ ఈ సినిమాని తెరకెక్కించడంపై పారామౌంట్ నిర్మాణ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమా టీజర్‌ను గమనిస్తే.. హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరవాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741